నిజం మా నైజం...!

RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com

ఎడిటర్ : చింతల రామకృష్ణ సంపుటి: 11 సంచిక: 457 బుధవారం, ఆగస్టు 28, 2024 పేజీలు - 6 వెల : 3/-




## దక్షిణ మధ్య రైల్వేలో యూపీఎస్ వల్ల 63 వేల మందికి ప్రయోజనం

- ప్రిన్సిపల్ చీఫ్ పర్సనల్ ఆఫీసర్ పి.కిషోర్ బాబు



హైదరాబాద్:

కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల ప్రయోజనార్ధం ఇటీవల 'యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్' ఆమోదించబడినది. ఈ సందర్భంగా ఈరోజు అనగా ఆగస్టు 27న,2024న రైలు నిలయంలో నిర్వహించబడిన విలేకరుల సమావేశంలో ఈ ఏకీకృత పెన్షన్ పథకం ద్వారా దక్షిణ మధ్య రైల్వేలోని 63,000 మంది ఉద్యోగులకు ప్రయోజనం చేకూరుతుందని దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ పర్సనల్ ఆఫీసర్ శ్రీ పి. కిషోర్ బాబుగారు తెలియజేశారు. నూతనంగా ప్రకటించిన ఈ పథకం యొక్క ముఖ్యాంశాలు మరియు ప్రయోజనాలపై

## సెప్టెంబర్ 17 నుంచి

# ప్రజా పాలన

- పది రోజుల పాటు కార్యక్రమం
- రేషన్ కార్డులు, హెల్త్ కార్డులే ఎజెండా
- అధికారుల సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్ :

సెప్టెంబర్ 17 నుంచి పది రోజుల పాటు రాష్ట్రమంతటా ప్రజా పాలన కార్యక్రమం

# ఎవరినీ ఉపేక్షించేది లేదు

- తనిఖీలు ముమ్మరం చెయ్యాలి
- పట్టుబడితే చర్యలు కఠినంగా ఉండాలి
- పెట్రోలు బంక్ లతో పాటు వేయింగ్ మిషన్ లలో జరుగుతున్న మోసలపై నిఘా పెంచాలి
- తూనికలు కొలతల శాఖాపై ప్రజల్లో అవగాహన కల్పించాలి
- జిల్లాల వారిగా సమీక్షలు నిర్వహించాలి
- ఉద్యోగ ఖాళీల భర్తీకి చర్యలు



హైదరాబాద్ :శాఖాపరమైన సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు -మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సచివాలయంలోతూనికలు కొలతల శాఖా సమీక్ష సమావేశం హాజరైన నీటిపారుదల మరియు పౌర సరఫరాల శాఖామంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డిచపాల్గొన్న పౌరసరఫరాలు మరియు తూనికలు కొలతల శాఖా ప్రత్యేక కార్యదర్శి డి.యస్.చౌహన్,తూనికలు కొలతల శాఖా సహాయ కార్యదర్శి ప్రియాంకాతెలంగాణా అసిస్టెంట్ కంట్రోలర్ రాజేశ్వర్ తదితరులు తూనికలు కొలతలలో అవక తవకలకు పాల్పడితే ఎంత మాత్రం ఉపేక్షించేది లేదని రాష్ట్ర నీటిపారుదల మరియు పౌరసరఫరాల శాఖామంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. ఈ.ఓ.డి.బి( ఈజీ ఆఫ్ డూయింగ్ బిజినెస్)చట్టం పేరుతో వినియోగదారుల హక్కులకు భంగం కలిగిస్తే చర్యలు కఠినంగా ఉంటాయని ఆయన స్పష్టం చేశారు.మంగళవారం మధ్యాహ్నం బి.ఆర్.అంబెద్కర్ సచివాలయంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన తూనికలు కొలతల శాఖా సమీక్ష సమావేశం నిర్వహించారు. పౌరసరఫరాల శాఖా మరియు తూనికలు కొలతల శాఖా ముఖ్య కార్యదర్శి డి.యస్.చౌహన్, తూనికలు కొలతల శాఖా సహాయ కార్యదర్శి ప్రియాంక,అసిస్టెంట్ కంట్రోలర్ రాజేశ్వర్ లతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న అసిస్టెంట్ కమిషనర్లు ఇందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తూనికలు కొలతల శాఖపై వినియోగదారులలో చైతన్యం పెంపొందించాడంతో పాటు ప్రజలు మోసపోకుండాఉండేలా తరచు తనిఖీలు నిర్వహించాలని ఆయన అధికారులను ఆదేశించారు. పెట్రోల్ బంక్ లతో పాటు వేయింగ్ మిషన్ లపై నిఘా పెంచాలని ఆయన సూచించారు. తద్వారా ప్రజలను మోసాల బారిన పడకుండా చూడొచ్చన్నారు.జిల్లాల వారిగా తరచు సమీక్షలు నిర్వహించాలని ఆయన చెప్పారు.తూనికలు కొలతల శాఖాలో ఖాళీల భర్తీకి చర్యలు తీసుకుంటామన్నారు.అదే సమయంలో శాఖా పరంగా సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

## గణేష్ ఉత్సవాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా

# చర్యలు తీసుకోవాలి

- మట్టి విగ్రహాల ఏర్పాటుకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలి....
- నగరంలో రోడ్ల మరమత్తులు పూర్తి చేయాలి
- నిమజ్జనం కోసం టస్కర్ వాహనాలు ,క్రేన్లు సిద్ధం చేయాలి
- గణేష్ ఉత్సవాలు -2024 సన్నాహక సమావేశం లో మంత్రులు పొన్నం ప్రభాకర్,శ్రీధర్ బాబు

**హైదరాబాద్ ,ఆగస్టు 27:**

హైదరాబాద్ లో గణేష్ ఉత్సవాలు, నిమజ్జనం ఘనంగా నిర్వహించడానికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలు ఏర్పాట్లపై హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో %వీజ=ఎ=ణ% లో సన్నాహక సమావేశం జరిగింది. సమావేశంలో రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు.

హైదరాబాద్ లో జరిగే గణేష్ ఉత్సవాలు మన రాష్ట్రం నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి కూడా లక్షలాదిగా పాల్గొన్న అవకాశం ఉన్నందున చేయాల్సిన ఏర్పాట్ల పై మంత్రులు పొన్నం ప్రభాకర్,శ్రీధర్ బాబు లు డిపార్ట్మెంట్ ల వారీగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ హైదరాబాద్ లో జరిగే గణేష్ ఉత్సవాల కోసం అన్ని విభాగాల అధికారులు సమన్వయం చేసుకొని పని చేయాలని ఆదేశించారు 11 రోజుల పాటు జరిగే ఉత్సవాల్లో సోషల్ మీడియా ఇతర శాంతి భద్రతల సమస్య వస్తే కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. గతంలో రంజాన్ , మొహర్రం , బోనాలు విజవంతంగా జరుపుకున్నామని గణేష్ ఉత్సవాలు కూడా ఎలాంటి విఘ్నాలు లేకుండా ప్రశాంతంగా జరుకోవాలన్నారు. పోలీస్ , విద్యుత్, రవాణా, ఆర్టీసి ,మెట్రో ,జీహెచ్ఎంసీ, హెచ్ఎండిఏ పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు.గత సంవత్సరం కంటే 10 శాతం విగ్రహాలు పెరిగే అవకాశం ఉన్నందున ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు. నగరంలో 141 లాగింగ్ పాయింట్స్ దగ్గర త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. బేబీ పాండ్స్ ఏర్పాటు చేయాలన్నారు. సీసీ కెమెరాల ద్వారా నిరంతర పర్యవేక్షణ చేయాలని



సూచించారు.మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ సుప్రింకోర్టు తీర్పు కు అనుగుణంగా %జూశీజూ% విగ్రహాలు కాకుండా మట్టి విగ్రహాలను పూజించేలా పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. 7 జోన్ల పరిధిలో జోనల్ కమిషనర్, డిసిపి లతో మండపాల నిర్వాహకులతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేయాలన్నారు. భాగ్య నగర్ గణేష్ ఉత్సవ సమితి సూచించిన అంశాలను ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పర్యావరణ మట్టి విగ్రహాలు పంపిణీ విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు...ఉత్సవాల్లో భాగంగా వివిధ విభాగాల అధికారులు సమన్వయం పై మంత్రులు పొన్నం ప్రభాకర్ శ్రీధర్ బాబు లు దిశా నిర్దేశం చేశారు.సెప్టెంబర్ 7-17 మధ్య జరిగే గణేష్ ఉత్సవాల్లో లా అండ్ ఆర్డర్ విషయంలో ఆదేశించారు. శాంతి భద్రతల విషయంలో పోలీసులు తీసుకుంటున్న చర్యలు పై వివరించారు. నిమజ్జనం త్వరగా పూర్తి అయ్యేందుకు హైదరాబాద్, సైబరాబాద్ , రాచకొండ కమిషనరేట్ ల పరిధిలో తీసుకుంటున్న చర్యల పై వివరించారు. ఖైరతాబాద్

## బంగారు పతకాలు సాధించేందుకే స్పోర్ట్స్

# యూనివర్సిటీ ఏర్పాటు

- ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో తప్పనిసరిగా క్రీడల కోసం ఓ పీరియడ్
- హైదరాబాదులో ప్రసిద్ధ క్రీడా పోటీలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నాం
- నిధుల కొరత లేదు క్రీడల అవసరాలకు తగిన విధంగా నిధులు కేటాయిస్తాం
- క్రీడల ద్వారా వచ్చే స్ఫూర్తి జీవితానికి ఉపయోగం
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

ప్రపంచంలో క్రీడా పోటీల్లో తెలంగాణ ప్రాతినిధ్యానికి, బంగారు పతకాలు సాధించేందుకు స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నాం అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. క్రీడా దినోత్సవం సందర్భంగా మంగళవారం ఎల్బీ స్టేడియంలో ప్రభుత్వ ఉద్యోగుల క్రీడా పోటీలను ప్రారంభించి ప్రసంగించారు.



క్రీడల పై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి నిలిపిందని తెలిపారు. మనిషి జీవితంలో ప్రతినిత్యం గెలుపు ఓటముల కోసం పోరాటం జరుగుతుంది.. క్రీడల్లో గెలిచినవారు మరోసారి గెలుపొందేందుకు.. ఓడినవారు మరోసారి గెలిచేందుకు ప్రయత్నం చేస్తారు. స్పోర్ట్స్ ద్వారా వచ్చే స్ఫూర్తి మానవ జీవితానికి పెద్ద ఎత్తున ఉపయోగపడుతుందని తెలిపారు.

# కవితకు బెయిల్..

## బీఆర్ఎస్ లో జోష్.. ఇకపై రంగం లోకి బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్..!!

హైదరాబాద్ :

తెలంగాణ రాష్ట్రంలో గత ఎన్నికల ఫలితాల తర్వాత దెబ్బతిన్న బీఆర్ఎస్ పార్టీ కవిత అరెస్టుతో పూర్తిగా కుదేలైంది.. కవిత అరెస్టుతో పార్టీ శ్రేణుల్లో అభద్రత భావం పెరిగి చాలామంది బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్, బీజేపీ లలో చేరారు..మార్చి నెల నుంచి ఢిల్లీ లిక్కర్ కుంభకోణంలో అరెస్టు అయిన కవిత ఈడి, సీబీఐ కేసులలో చిక్కుకొని ఇంతకాలం తీహార్ జైల్లో నరకం అనుభవించారు..కవిత అరెస్ట్ తో కుదేలైన బీఆర్ఎస్.. ఇక తాజాగా నేడు కవితకు బెయిల్ రావడంతో బీఆర్ఎస్ పార్టీకి జవసత్వాలు వచ్చినట్టయ్యింది. ఎమ్మెల్సీ కవిత అరెస్టు తర్వాత తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ దారుణంగా దెబ్బతింది. కవిత అరెస్టు తర్వాత జరిగిన లోక్ సభ ఎన్నికలలో బీఆర్ఎస్ పరువు పోగొట్టుకుంది. ఢిల్లీ లిక్కర్ కుంభకోణంలో కవిత ఉండటమే తెలంగాణ రాష్ట్రంలో కేసిఆర్ పార్టీకి పెద్ద మైనస్ గా మారింది.

కవిత బయటకు వచ్చాకే కేసీఆర్ అసలు రాజకీయం.. ఈ క్రమంలో కేసీఆర్ కూడా పెద్దగా ప్రజల్లోకి రావడానికి ఆసక్తి చూపించలేదు. అడపాదడపా బయటకు వచ్చి కొన్ని సమస్యల పైన ప్రభుత్వాన్ని ప్రశ్నించారే తప్ప ప్రజా క్షేత్రంలో తిరిగి ప్రజల మద్దతు కోసం కూడా ప్రయత్నించలేదు. పార్టీ నుండి బయటకు వెళ్లే వాళ్లను ఆపనూ లేదు. కవిత బెయిల్ పై బయటకు వచ్చిన తర్వాత కేసీఆర్ అసలు రాజకీయం మొదలు పెడతారని చర్చ జరిగింది.

**సమరానికి సిద్ధంగా కేసీఆర్..**

తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ను, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీని టార్గెట్ చేయాలని భావించిన కేసీఆర్ ఇప్పుడు రంగం లోకి దిగుతారని పార్టీ శ్రేణుల్లో చర్చ జరుగుతుంది. బిడ్డ జైలులో ఉంటే తన గుండెల్లో అగ్ని పర్వతం బద్దలవుతోందని అయినా ఓపికగా ఎదురు చూస్తున్నానని చెప్పిన కేసీఆర్ ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ పైన, దేశంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ సర్కార్ పైన సమర శంఖాన్ని పూరిస్తారని భావిస్తున్నారు.

**పార్టీ శ్రేణుల్లో జోష్..**

ఆరు నెలల 11 రోజులు తీహార్ జైల్లో ఉన్న కవిత మొత్తం 153 రోజులు జైలు జీవితాన్ని అనుభవించి బెయిల్ పైన బయటకు వస్తున్నారు. ఇక కవిత రాక కేసిఆర్ కు, బీఆర్ఎస్ పార్టీకి బిగ్ రిలీఫ్.. మళ్లీ కవిత ఎంట్రీ తో కేసీఆర్ తన రాజకీయ చతురతకు పదును పెడతారని పార్టీ శ్రేణులలో నూతన ఉత్సాహం కనిపిస్తుంది..

# జర్నలిస్టుల ఇళ్ల స్థలాల అంశంపై సీఎం తో చర్చించి పరిష్కరిస్తా

-జీహెచ్ జే సొసైటీ నేతలకు మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ



జర్నలిస్టుల ఇళ్ల స్థలాల అంశాన్ని ముఖ్యమంత్రి, మంత్రి మండలి దృష్టికి తీసుకువెళ్ళి త్వరలో సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని రాష్ట్ర బీసీ సంక్షేమ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గ్రేటర్ హైదరాబాద్ లో పనిచేస్తున్న జర్నలిస్టులు సభ్యులుగా ఉన్న తమ సొసైటీకి ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరుతూ గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ ప్రతినిధులు మంగళవారం సచివాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసి కోరారు. సొసైటీ అధ్యక్షుడు మామిడి సోమయ్య, కార్యదర్శి బొల్లం శ్రీనివాస్ లు మంత్రికి జర్నలిస్టుల ఇళ్లస్థలాల సమస్యను వివరించారు. తమ సొసైటీలో దాదాపు 1400 మంది జర్నలిస్టులున్నారని, వీరిలో చాలా మంది సీనియర్ జర్నలిస్టులు ఇళ్ల స్థలాల కోసం చాలా ఏళ్ళుగా ఎదురు చూస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వం పదేళు కాలయాపన చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులంతా తమకు కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేస్తుందన్న నమ్మకంతో ఉన్నారని మంత్రితో అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ,అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్లస్థలాలు ఇస్తామని అన్నారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్ళి కేబినెట్ ఆమోదం ద్వారా అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలిస్తామని అన్నారు. మంత్రిని కలిసిన వారిలో సొసైటీ ప్రతినిధులు పులిపలుపుల ఆనందం, సీతారామరాజు, వీరారెడ్డి, పి.నాగవాణి, వేముల పుష్పలత, డి. వెంకట్ రెడ్డి తదితరులున్నారు.

# కవిత బెయిల్ రావడం హర్షణీయం.

-మాజీ ఉప సర్పంచ్ సత్యనారాయణ ..



మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : సుప్రీంకోర్టులో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు బెయిల్ రావడం హర్షణీయమనీ మనోహరబాద్ మండల నాయకులు ముప్పిరెడ్డిపల్లి మాజీ ఉప సర్పంచ్ సాధు సత్యనారాయణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఢిల్లీ లిక్కర్ స్కామ్ తో సంబంధం ఉందని బిజెపి ప్రభుత్వం అర్థం కాని అర్థం లేని కేసులో అక్రమంగా కల్వకుంట్ల కవితను ఇరికించడం దురదృష్టకరం అన్నారు. బీఆర్ఎస్ పార్టీ కి న్యాయస్థానం పై నమ్మకం ఉందని తప్పకుండా వాస్తవాలు బయటకి వస్తాయనీ అన్నారు. గత అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో కెసిఆర్ ప్రజా బలాన్ని చూసి బీజేపీ, కాంగ్రెస్ కుమ్మక్కై ఉమ్మడిగా కుట్ర పని కేంద్ర ప్రభుత్వాన్ని అడ్డం పెట్టుకుని బిజెపి ప్రభుత్వం కవిత ని అక్రమంగా అరెస్టు చేసి కేసీఆర్ మనోధైర్యాన్ని దెబ్బ తీసే విధంగా ఒక పథకం చేశారని అన్నారు. ఎప్పటికైనా న్యాయస్థానంలో న్యాయం జరుగుతుందని కవిత బెయిల్ పై హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు.

# అనారోగ్యంతో ఉన్న పేద ఆర్యవైశ్యునికి ఐ వి ఎఫ్ ఆర్థిక సాయం



కూకట్ పల్లి ఆగస్టు 27 (వాస్తవ తెలంగాణ )లివర్ సంబంధిత వ్యాధితో బాధపడుతూ జగద్గిరిగుట్ట చంద్రగిరి నగర్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్సలు నిర్వహించుకుంటున్న సిద్దిపేట జిల్లా దుబ్బాక కు చెందిన కూకట్ పల్లి నిజాంపేట్ నివాసి పేద ఆర్యవైశ్య కుటుంబీకుడు శర్విరాల శ్రీనివాస్ కు ఇంటర్ నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్త అదేశాలమేరకు ఐ వి ఎఫ్ తెలంగాణ యువజన విభాగం ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేస్తూ చేయూతనిచ్చారు. మంగళవారం సంస్థ సభ్యులు ఆసుపత్రికి వెళ్లి శ్రీనివాసును పరామర్శించి సుమారు రూ.33,500/- నగదును అందజేస్తూ ధైర్యంగా ఉండాలంటూ సూచించారు. ఎలాంటి అవసరం ఉన్న చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని వారి కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఇంటర్ నేషనల్ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు కట్టా రవికుమార్ మాట్లాడుతూ నిరుపేద అయిన శ్రీనివాస్ ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తుండగా గత కరోనాలో అతని భార్య లక్ష్మి మృతి చెందగా ఇద్దరు కుమార్తెలతో జీవిస్తున్న శ్రీనివాస్ కు లివర్ సంబంధించిన వ్యాధి సోకిందని, విషయం తెలుసుకున్న శ్రీనివాస్ తండ్రి మనోవేదనాతో ఇటీవల మృతి చెందడం మరింత బాధాకరం అన్నారు. నిరుపేద అయిన శ్రీనివాస్ కు ఐ వి ఎఫ్ తోడ్పాటు అందించామన్నారు. కార్యక్రమంలో ఇంటర్ నేషనల్ వైశ్య ఫెడరేషన్ సెక్రటరీ మార్తా వీరేందర్ గుప్తా, ఐ వి ఎఫ్ జగద్గిరిగుట్ట యూత్ ప్రెసిడెంట్ కాపర్తి నాగరాజు గుప్తా, బీజ్జల ఉపేందర్ గుప్తా, ఎల్లకొండ జయకుమార్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నవరాత్రులను ప్రశాంతత వాతావరణంలో జరుపుకోవాలి - డి సి పి సురేష్ కుమార్



కూకట్ పల్లి ఆగస్టు 27 (వాస్తవ తెలంగాణ ) కూకట్ పల్లి సర్కిల్ పరిధిలోని ఎన్ కే ఎన్ ఆర్ గార్డెన్ లో కూకట్ పల్లి కె పి హెచ్ బి అల్లాపూర్ బాచుపల్లి పోలీస్ స్టేషన్ల పరిధిలో గణేష్ మండపాక నిర్వాహకుల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన బాలనగర్ జోన్ డీసీపీ సురేష్ కుమార్. సమావేశంలో డిసిపి మాట్లాడుతూ వినాయక నవరాత్రుల ఉత్సవాలను శాంతియుత ప్రశాంతత వాతావరణంలో జరుపుకోవాలని సెప్టెంబర్ 7 ప్రారంభమయె నవరాత్రి ఉత్సవాలలో అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పోలీసు వారి నుండి పర్మిషన్ తప్పనిసరిగా తీసుకోవాలని రోడ్డుకు అడ్డంగా మండపాలు ఏర్పాటు చేయరాదని విద్యుత్ శాఖ నుంచి అనుమతి తీసుకుని కనెక్షన్ తీసుకోవాలని రాత్రి 10 దాటిన తర్వాత సౌండ్ సిస్టం వినియోగించరాదని సి సి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని డీజెలకు ఎలాంటి అనుమతి లేదని పోలీస్ సూచనలు మేరకు జాగ్రత్తలు పాటించాలని 24 గంటలు పోలీసు బందోబస్తు పటిష్టంగా ఏర్పాటు చేస్తామన్నారు. అన్ని శాఖల అధికారులు కలిసి సమన్వయంతో పని చేయాలని సూచించారు ఈ సమావేశంలో అడిషనల్ డిసిపి సత్యనారాయణ, కూకట్ పల్లి ఏసిపి శ్రీనివాసరావు, కూకట్ పల్లి, బాచుపల్లి కె పి హెచ్ బి, అల్లాపూర్, బాచుపల్లి, ఇన్స్పెక్టర్లు, ఎస్ ఐ లు, సిబ్బంది జిహెచ్ఎంసి, రెవెన్యూ, హెచ్ఎండబ్ల్యూఎస్, ఎలక్ట్రికల్, ఫైర్ డిపార్ట్మెంట్, ఎక్సైజ్ డిపార్ట్మెంట్, ట్రాఫిక్ పోలీసువారు వివిధ శాఖల అధికారులు గణేష్ మండపల నిర్వాహకులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్ టి డిక్లరేషన్ అమలు చేయాలి టీవీఎస్.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం... కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చినటువంటి విధంగానే ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ అమలు చేయాలని కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డిమాండ్ చేశారు. సంగారెడ్డి లోని కేవలం కిషన్ సంఘ భవనంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సంక్షేమ హాస్టల్, గురుకుల విద్యాలయాల మేస్చార్జీలు పెంచాలని సెప్టెంబర్ 2న ముందు ధర్నా నిర్వహిస్తామని కలెక్టరేట్ ముందు ధర్నాను విజయవంతం చేయాలని ఆయన కోరారు. కాంగ్రెస్ పార్టీ చేవెళ్లలో ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ అమలు చేయాలని చెప్పిందని అలాగే చెప్పినట్లుగా అమలు చేయాలని సంక్షేమ హాస్టల్లో విద్యార్థుల చార్జీలు పెంచాలని కెవిపిఎస్ తరపున డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి అశోక్, నాయకులు చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ ఎస్ ఈ శ్రీనాథ్ను సన్మానించిన ఉద్యోగులు.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం... సంగారెడ్డి జిల్లా విద్యుత్ శాఖ సూపర్డెంట్ గా ఇంజనీర్ గా నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన ఐ . శ్రీనాథ్ను విద్యుత్ శాఖ ఉద్యోగులు మంగళవారం కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఆయన మాట్లాడుతూ విద్యుత్ శాఖలో అనుభవం ఉన్న ఉద్యోగులు చాలామంది ఉన్నారు కనుక ఇలాంటి ఇబ్బందులు లేకుండా సంగారెడ్డి శాఖలో పనిచేస్తున్న వారందరూ సమానంగా చూస్తానని ఆయన తెలిపారు. సహా ఉద్యోగులందరూ ఎవరు పని వారు చేసుకుంటే ఇలాంటి ఇబ్బందులు ఉండాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఉద్యోగులు సంగారెడ్డి టౌన్ టు, ఏ ఈ, రాజేశ్వర్ స్వామి, ఇతర ఉద్యోగులు అందరూ పాల్గొన్నారు.

# డంప్ యార్డ్ ను తీసేయాలని తాండవాసుల ధర్నా.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం... సంగారెడ్డి మండలం పసల్వాది శివారులోని ఉన్న సంగారెడ్డి మున్సిపాలిటీ డంపు యార్డ్ ముందు తాండవాసులు మంగళవారం ధర్నా నిర్వహించారు. తండావాసులకు దగ్గరలో ఉన్నటువంటి డబ్బు యాడ్ కు గ్రామస్తులు మాట్లాడుతూ డంపు యార్డులో చెత్త పేరుకుపోవడంతో దుర్వాసనతో ఇబ్బంది పడుతున్నామని తెలిపారు. వెంటనే ఇక్కడి నుంచి డంపు యాడును తరలించాలని కోరారు. డంపు యార్డ్ మూలంగా తండవాసులకు అందరికీ జరాలు ఈ దుర్వాసనకు మలేరియా వంటి వ్యాధులు వస్తున్నాయని వారు తెలిపారు. డంపు యాడు ఇలాగే ఉంటే మేము సంగారెడ్డి కలెక్టరేట్ ముందు ధర్నా చేపడతామని వారు తెలిపారు. డంపు యాడులు ఎక్కడ వేసిన ఊరికి దూరంగా వేయాలని వారు తెలిపారు డంప్యాడ్ ఊరికి వారు దూరంలో ఉండాలని ఎటువంటి ప్రజలకు ఇబ్బంది లేకుండా డంప్యాడ్లను నెలకొల్పాలని వారు సూచించారు. లేనియెడలో గ్రామం తో సహా అందరం వచ్చి సంగారెడ్డి కలెక్టర్ ముందు ధర్నా చేస్తామని హెచ్చరించారు.

# బిజెపి బిఆర్ఎస్ రెండు పార్టీలు కుమ్మక్కై కవితకు బెయిల్ కాంగ్రెస్ నాయకులు బుడ్డ స్వర్ణలతా భాగ్యరాజ్.



వాస్తవ తెలంగాణ సిద్దిపేట జిల్లా బ్యూరో: బిజెపి టిఆర్ఎస్ కుమ్మక్కు తోనే కవితకు బెయిల్ కేటీఆర్, హరీష్ రావు బిజెపి నేతల చుట్టూ తిరిగి కవితకు బెయిల్ తెప్పించు కున్నారని మెదక్ జిల్లా కాంగ్రెస్ నాయకులు బుడ్డ భాగ్యరాజ్ ఆరోపించారు బిజెపి ,బీఆర్ఎస్ కుమ్మక్కు వల్లే ఇది సాధ్యమైందన్నారు ఈ బెయిల్ తో బిజెపిలో టిఆర్ఎస్ విలీన ప్రక్రియ మొదలైందని దీన్ని రాష్ట్ర ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు అధికార పార్టీ కాంగ్రెస్ , సీఎం రేవంత్ రెడ్డిని ఇబ్బంది పెట్టేందుకే బిజెపి, బీఆర్ఎస్ ఒకటవుతున్నాయని ఆయన మండిపడ్డారు.

# రోడ్లు ధ్వంసం.. ప్రయాణం నరకప్రాయం





వాస్తవ తెలంగాణ మెదక్ జిల్లా ప్రతినిధి ఆంజనేయులు: జిల్లా కేంద్రం మెదక్ పట్టణంలో నీ పలు వీధుల్లో అతుకులు, గుంతల రహదారులతో ప్రయాణం నరకప్రాయంగా మారింది. పట్టణంలోని ఏ దారిలో వెళ్లినా గోతులే కనిపిస్తు న్నాయి. అన్ని వార్డుల్లో ఇదే దుస్థితి ఉండగా వీటికి ఎప్పుడు మోక్షం దక్కుతుందోనని పట్ట ణవాసులు వాపోతున్నారు. మెదక్ పట్టణంలో ప్రపంచ బ్యాంకు రుణం రూ.60 కోట్లతో ఇంటింటికీ తాగునీరు అందించేందుకు జలజాలం పథకాన్ని 2017లో ప్రారంభించారు. ఇందులో భాగంగా కొత్తగా వేసిన సీసీ దారులను ఇష్టా నుసారంగా తవ్వేశారు. పూర్తిస్థాయిలో పూడ్చక అలాగే వదిలేశారు. వాటిని బాగు చేయడంలో పురపాలిక పాలకవర్గం సభ్యులు అధికారులు సైతం నిర్లక్ష్యం వహిస్తోంది. దీంతో చిన్నపాటి వర్షం కురిసినా దారులన్నీ అధ్వానంగా మారుతున్నాయి. ఆ గుంతలు వర్షం నీరు నిలవడంతో వాహనదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. ప్రధానంగా ద్విచక్ర వాహన దారులు ఆ గుంతల మార్గంలో ప్రయాణించేందుకు జంకుతున్నారు. ఆయా వాహనాల విభాగాలు ఊడిపోయి ఖర్చుల బారిన పడుతున్నారు. దీంతోపాటు ఆ గుంతలోంచి ప్రయాణించే క్రమంలో వాన దారులకు అనారోగ్యాలకు గురై ఆస్పత్రుల పాలైతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై ప్రతి పురపాలిక సర్వ సభ్య సమావేశంలో కౌన్సిలర్లు పలు మార్లు చర్చిస్తున్నా వృథా ప్రయాసే అవుతోంది. అసెంబ్లీ ఎన్నిక లకు ముందుకు మెదక్ పర్యటనకు వచ్చిన అప్పటి సీఎం కేసీఆర్ మంజూరు చేసిన నిధులతో కొన్ని పనులకు టెండర్ ప్రక్రియ చేప ట్టారు. ఇప్పుడు వాటి ఊసే ఎత్తడం లేదు. ఇప్పటికైనా మరమ్మతులు చేపట్టాలని కాలనీ వాసులు, వాహనదారులు కోరుతున్నారు.

# అడ్డగోలుగా పెంచిన ఇంటి పన్ను వేంటనే తగ్గించాలి

-మాజీ మున్సిపల్ చైర్మన్ బొంది రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో ర్యాలీ



తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : తూప్రాన్ మున్సిపాలిటీలో పెంచిన ఇంటి పన్నులను వెంటనే తగ్గించాలని తూప్రాన్ మాజీ చైర్మన్ రవీందర్ రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం నాడు ర్యాలీ నిర్వహించి,మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కొత్త చైర్మన్ కొలువుదీరిన వెను వెంటనే తూప్రాన్ మున్సిపల్ పరిధిలో అడ్డగొలుగా విపరీతంగా ఇంటి పన్ను,వాణిజ్య భవనాల పన్ను పెంచి యాజమానుల నడ్డి విరుస్తున్నారని తూప్రాన్ మున్సిపల్ మాజీ చైర్మన్ బొంది రవీందర్ గౌడ్ ఆరోపించారు.తూప్రాన్ బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం నుంచి మున్సిపల్ ఆఫీస్ వరకు రవీందర్ గౌడ్ నాయకత్వంలో భారీ ర్యాలీ నిర్వహించారు.అనంతరం మున్సిపల్ కమిషనర్ ఖాజా మొహిజుద్దీన్ కు తన ఛాంబర్ లో వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా బొంది రవీందర్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ పై అవిశ్వాసం పెట్టించి కొత్త చైర్మన్ కొలువుదీరిన వెను వెంటనే తూప్రాన్ మున్సిపల్ పరిధిలో ఒకేసారి 500 రూపాయల ఇంటిపన్ను ఉన్న స్థానంలో ఏకంగా 15 వేల రూపాయలు టాక్స్ పెంచి భయానక వాతావరణం సృష్టిస్తున్నారని ఆరోపించారు.కొత్త మున్సిపల్ ఏర్పాటు అయిన తర్వాత 5 ఏళ్ల వరకు పన్నులు పెంచకుండా సడలింపు ఇచ్చారనీ, పాత ఇళ్లకు కనివిని ఎరుగని రీతిలో ట్యాక్సీ పెంచి సామాన్య మధ్యతరగతి ఇంటి యాజమానుల నడ్డి విరిచే ప్రయత్నం మానుకోవాలని డిమాండ్ చేశారు. అంతే కాకుండా తూప్రాన్ మున్సిపల్ ప్రజల అవసర నిమిత్తం మిని స్టేడియం నిర్మించాలని డిమాండ్ చేశారు. 8 కోట్ల రూపాయలతో తూప్రాన్ లో ఆడిటోరియం నిర్మించాలని, గతంలో మంజూరు చేసిన నిధులను ఉపయోగించాలన్నారు. పెద్ద చెరువు కట్టపై ఆధునీకరణ టూరిజం అభివృద్ధి చెందేలా సుందరీకరణ ఏర్పాట్లు చేయాలన్నారు. స్టేడియం కోసం మంజూరైన నిధులు పక్కదారి మళ్లించి,అభివృద్ధిని అడ్డుకుంటున్నారని ఆరోపించారు. తమ హయాంలో స్టేడియం నిర్మించాలని తీర్మానించి నిధులు మంజూరు చేయిస్తే కొత్త చైర్మన్ నిధులు దారి మళ్లించి అభివృద్ధిని అడ్డుకుంటున్నారని ఆరోపించారు. తక్షణమే పెంచిన ఇంటి పన్ను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ బొంది రవీందర్ గౌడ్ తో పాటు కౌన్సిలర్లు బొంది అరుణ వెంకట్ గౌడ్,భైరం ఉమాసత్యలింగం, తలారి పద్మా మల్లేష్,లావణ్య దుర్గారెడ్డి, బి.అర్.ఎస్ నాయకులు ఎన్.కే. సత్తార్,యూత్ లీడర్ శ్రీకాంత్ చారి, ఆంజనేయులు, నాగేందర్ రెడ్డి, నర్సింగ్ రావు, కిషన్, ప్రవీణ్ రెడ్డి, లంబ రాజు యాదవ్, మల్లేష్ యాదవ్, భావని అంజయ్య యాదవ్,కాయితీ బాపని మాల్దార్ శివ,దేవ, తూప్రాన్, అల్లాపూర్, రావెల్లి, పోతారాజ్ పల్లి, పడాలపల్లి, బ్రాహ్మణ పల్లి, వేంకటాపూర్ గ్రామాలకు చెందిన ప్రజలు పాల్గొన్నారు .



# మార్కెండేయ మార్గంలో ముందుకు సాగాలితొగుటలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి.





వాస్తవ తెలంగాణ సిద్దిపేట జిల్లా బ్యూరో తొగుట : భక్తి కి ముక్తికి ముందు వరుసలో నిలిచే భక్త మార్కెండేయ మార్గంలో అందరు ముందుకు సాగాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పిలుపునిచ్చారు.. తొగుటలో జరుగుతున్న మార్కెండేయ దేవాలయం లో జరుగుతున్న ప్రతిష్టా మహోత్సవం లో ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజీ ప్రపంచంలో.. దైవభక్తి తో ప్రశాంతంత చేకూరుతుందన్నారు.. గ్రామీణ ప్రాంతాల్లో దేవాలయాల నిర్మాణంతో ఆధ్యాత్మిక ప్రశాంతత చేకూరుతుందన్నారు.. కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి, పద్మశాలి సంఘం అధ్యక్షులు లక్ష్మినారాయణ, నాయకులు సుతారి లలిత రమేష్, చిలివేరి మల్లారెడ్డి, దోమల కొమురయ్య, మంగ నర్సింలు, వేల్పుల స్వామి, కంది రాంరెడ్డి, పబ్బతి శ్రీనివాస్ రెడ్డి, కుర్మ యాదగిరి,గొడుగు ఐలయ్య, కొల కనకయ్య,పబ్బతి వెంకటరెడ్డి, మంగ యాదగిరి, భాస్కర్ గౌడ్,,వెంకటేష్ గౌడ్, తగరం అశోక్, రాంబాబు, బిక్షపతి, శ్రీనివాస్ గౌడ్, రాజశేఖర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు..

# జిల్లాస్థాయి రెడ్ రిబ్బన్ క్లబ్ కార్యక్రమంలో హెచ్ ఐ .వి . పై అవగాహన సదస్సు...



వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి:మంగళవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల మెదక్ స్., టెడ్.రిబ్బన్.క్లబ్. జంతు శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో జిల్లా స్థాయి హెచ్ఐవి అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లాలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నర్సాపూర్, ఎల్లంకి డిగ్రీ కళాశాల నర్సాపూర్, టర్.మహిళా డిగ్రీ కళాశాల మెదక్ మరియు ప్రభుత్వ డిగ్రీ కళాశాల మెదక్ .స్. వాలంటీర్స్ పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని వై. ప్రవీణ్ కుమార్ వైస్ ప్రిన్సిపల్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి కె. రాజేశ్వర్ DSRC కౌన్సిలర్ పి. భవాని ప్రాజెక్టు కోఆర్డినేటర్, హెూప్స్ ఆర్గనైజేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ హెచ్ ఐ వి .నిర్మూలన, అవగాహన ఎంతో అవసరమని, గర్భస్థ స్త్రీలకు ముందుగానే పరీక్షలు జరిపి లైంగిక వ్యాధులను, హెచ్ఐవి యొక్క వ్యాప్తిని సులువుగా ప్రభుత్వ ఆసుపత్రులలో గుర్తించవచ్చని ప్రతి ఒక్కరూ హెచ్ఐవి పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండి ఇతరులను అవగాహన పరచాలని ముఖ్య అతిధులు వివరించారు. హెచ్ ఐ వి. పరీక్షలను ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా పొందవచ్చని పేర్కొన్నారు. నర్సాపూర్ కళాశాలకు చెందిన డాక్టర్ బి సురేష్ కుమార్ స్.ప్రోగ్రాం ఆఫీసర్ .ఫ్ట్.ప్రెసెంటేషన్ ద్వారా హెచ్ఐవి పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రెడ్ రిబ్బన్ క్లబ్, జంతు శాస్త్ర విభాగ అధిపతి డాక్టర్ జె. విశ్వనాథం, సోమనాథ్ పో.ఎల్లంకి డిగ్రీ కళాశాల, శరత్ దీపిక .పో.ట.మహిళా డిగ్రీ కళాశాల, పి. మంజుల, కే. మల్లేశ్వరి మరియు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యమంలో విద్యార్థులకు మెమెంటోలు, సర్టిఫికెట్లు అందజేశారు.



# న్యాయం గెలిచిందిఎప్పటికైనా ధర్మమే గెలుస్తుంది





వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి: ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేయడం పట్ల వర్షం వ్యక్తం చేసిన మెదక్ మున్సిపల్ వైస్ చైర్మన్ అరెళ్ళ మల్లికార్జున్ గౌడ్, బి ఆర్ ఎస్ నాయకులు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో గత ఐదు నెలలుగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో గౌరవ. సుప్రీం కోర్ట్ వారిపై చేసిన అభియోగాలు పరిశీలించి నేడు బెయిల్ మంజూరు చేసినందున హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం నాడు మెదక్ పట్టణం రాందాస్ చౌరస్తాలో మెదక్ మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరేళ్ళ మల్లికార్జున్ గౌడ్, బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో బానసంచ కాల్చి సంబరాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎప్పటికైనా ధర్మమే గెలుస్తుంది వారిపై చేసిన అభియోగాలు కేవలం రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగమే. ఇకపై వారి కార్యచరణ తెలంగాణ రాజకీయాలలో ఒక మార్పును తెస్తుందని భావిస్తూ మహిళ నాయకురాలిపై చేస్తున్న ఆరోపణలు అభియోగాలు విరమించుకొని సురక్షిత్ భారత్ వైపు వారు అడుగులు వేస్తే బాగుంటుందని హితువు పలికారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు ఆకిరెడ్డి కృష్ణారెడ్డి,జయరాజ్ , సులోచన ప్రభు రెడ్డి ,ఆర్కే శ్రీనివాస్ మాజీ కౌన్సిలర్లు అంకం చంద్రకళ, సోహెల్ మహిళా నాయకురాలు రాధా,నాయకులు కసాపురం మధు,జుబేర్ అహ్మద్, నియాజ్ ఫాజిల్ మలిశెట్టి రవి ,కసాపురం కిరణ్ జగదీశ్వర్ మల్లారి యంబిపూర్ మహేష్ యాదవ్, గోల్కొండ చాన్ ,కొలుపుల రాజు ,అనూప్, అమెర్ తదితరులు పాల్గొన్నారు.

# ఫ్యూయల్ డ్రాప్స్ కంపెనీలో జాతీయ పెట్రోలియం167వ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు




సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లా సదాశివపేట ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ యువజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కూన వేణుగోపాలకృష్ణ ఫ్యూయల్ డ్రాప్ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ రాఘవేందర్ ఫైనాన్సియల్ మేనేజర్ రణవీర సంధ్యా పల్లవి వెంకటేష్ బంటి ధర్మరాజుతదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కూన వేణుగోపాల్ మాట్లాడుతూ మానవ మనుగడకు పెట్రోల్ డీజిల్ ఎంతో ముఖ్యమైనవని సముద్ర భూగర్భంలో నుంచి వెలికి తీసే పెట్రోలు డీజిల్ లను భవిష్యత్ తరాలను దృష్టిలో ఉంచుకొని పొదుపుగా వాడుకోవాలని, అదేవిధంగా ఈ యొక్క ఫ్యూయల్ డ్రాప్స్ డోర్ స్టెప్ ద్వారా స్కూల్స్ కాలేజెస్ మరియు చిన్న తరహా భారీ తరహా పరిశ్రమలు నిర్మాణ రంగ సంస్థలు ట్రావెల్ ఏజెన్సీస్ లు ట్రాన్స్పోర్ట్ ఏజెన్సీలు పూర్తిగా నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నమ్మకంగా నిక్కచితంగా ప్రజలకు ఈ యొక్క ఫ్యూయల్ డ్రాప్స్ అందుబాటులో ఉంటుందని, ఇంత మంచి సదుపాయాన్ని కల్పించిన ఫ్యూయల్ డ్రాప్స్ సీఈఓ రాధా కిషన్ గారిని అభినందించారు ఈ సందర్భంగా పేర్కొన్నారు

# ప్రభుత్వ వైద్య కళాశాలను పరిశీలించిన మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్..



వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి:స్థానిక మెదక్ పట్టణంలోని పిల్లి కొట్యాల్లో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ వైద్య కళాశాలను మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మంగళవారం అధికారులతో పరిశీలించారు. డిపార్ట్మెంటల్ తరగతి గదులు, ల్యాబులు , ప్రయోగశాలలు, వివిధ రకాల వసతి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ మెదక్ పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ వైద్య కళాశాలలో అన్ని రకాల వసతులతో పాటు విద్యార్థులు నేర్చుకోవడానికి అనువైన అన్ని అవకాశాలు కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ శివ దయాల్, ప్రిన్సిపల్ రవీందర్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# ఎస్సీ, ఎస్ టి డిక్లరేషన్ అమలు చేయాలి టీవీఎస్.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం... కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చినటువంటి విధంగానే ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ అమలు చేయాలని కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డిమాండ్ చేశారు. సంగారెడ్డి లోని కేవలం కిషన్ సంఘ భవనంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సంక్షేమ హాస్టల్, గురుకుల విద్యాలయాల మేస్చార్జీలు పెంచాలని సెప్టెంబర్ 2న ముందు ధర్నా నిర్వహిస్తామని కలెక్టరేట్ ముందు ధర్నాను విజయవంతం చేయాలని ఆయన కోరారు. కాంగ్రెస్ పార్టీ చేవెళ్లలో ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ అమలు చేయాలని చెప్పిందని అలాగే చెప్పినట్లుగా అమలు చేయాలని సంక్షేమ హాస్టల్లో విద్యార్థుల చార్జీలు పెంచాలని కెవిపిఎస్ తరపున డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి అశోక్, నాయకులు చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ ఎస్ ఈ శ్రీనాథ్ను సన్మానించిన ఉద్యోగులు.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం... సంగారెడ్డి జిల్లా విద్యుత్ శాఖ సూపర్డెంట్ గా ఇంజనీర్ గా నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన ఐ . శ్రీనాథ్ను విద్యుత్ శాఖ ఉద్యోగులు మంగళవారం కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఆయన మాట్లాడుతూ విద్యుత్ శాఖలో అనుభవం ఉన్న ఉద్యోగులు చాలామంది ఉన్నారు కనుక ఇలాంటి ఇబ్బందులు లేకుండా సంగారెడ్డి శాఖలో పనిచేస్తున్న వారందరూ సమానంగా చూస్తానని ఆయన తెలిపారు. సహా ఉద్యోగులందరూ ఎవరు పని వారు చేసుకుంటే ఇలాంటి ఇబ్బందులు ఉండాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఉద్యోగులు సంగారెడ్డి టౌన్ టు, ఏ ఈ, రాజేశ్వర్ స్వామి, ఇతర ఉద్యోగులు అందరూ పాల్గొన్నారు.

# డంప్ యార్డ్ ను తీసేయాలని తాండవాసుల ధర్నా.



# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

–జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి:మెదక్ జిల్లా నర్సాపూర్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని మంగళవారం జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి , వైద్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఆస్పత్రిలో రోగుల తో మాట్లాడారు ఎక్కడ నుంచి వచ్చారు?ఎన్ని రోజులు నుంచి హాస్పిటల్ లో ఉంటున్నారు? ఏం జబ్బు వచ్చింది ?ఏం మందులు వాడుతున్నారు? ఇంక ఎన్ని రోజులు వైద్యులు ఉండమంటున్నారు అంటూ ప్రతి రోగి దగ్గరికి వెళ్లి పలకరించారు. వైద్య సేవలు ఎలా అందుతున్నావి, హాస్పిటల్లో ఏదైనా సమస్యగా ఉందా? అంటూ అన్ని వార్డులో ఉన్న రోగులను వివరాల అడిగి తెలుసుకున్నారు. మెడికల్ స్టోర్ రూమును పరిశీలించి సిబ్బందిని మందుల వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ప్రజలకు అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉండాలన్నారు.ప్రభుత్వ ఆసుపత్రులలో మందుల కొరత లేకుండా చూడాలన్నారు. జిల్లాలో కేవలం మూడు తీవ్ర జ్వర కేసులు మాత్రమే ఉన్నాయని, అవి కూడా తగ్గుముఖం పట్టాయని తెలిపారు.అంటూ వ్యాధులు రాకుండా చర్యలు తీసుకోవాలని వైరల్ ఫీవర్, డెంగు, మలేరియా లాంటివి రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు.గుంతలలో మురికి నీరు నిల్వ లేకుండా చూసుకోవాలి అని ఆయన అన్నారు.నీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో దోమల వ్యాప్తిని అరికట్టడానికి కిరోసిన్, క్రూడ్ ఆయిల్ ను చల్లడం ద్వారా దోమలను నివారించవచ్చని ఆయన చెప్పారు. దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు మలేరియా,చికెన్ గున్యా తదితర వ్యాధులు రాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇండ్లల్లో నీటి నిలువలు లేకుండా, పరిశుభ్రంగా ఉంచుకోవలాన్నారు.ఇంటి పరిసరాలలో పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, పగిలిన సీసాలు, ప్లాస్టిక్ కవర్లు, వాడిన టీ కప్పులు, ఇతర నీటి నిలువలు గల చిన్న పాత్రలను ఎప్పటికప్పుడు తొలగించాలన్నారు. వారానికి ఒక సారి నీటి పాత్రలను శుభ్రపరచి నీటిని నింపుకోవాలనీ, ఇండ్ల లో వాడే కూలర్స్, ఫ్రీజ్, ఏ సీ లలో నీరు నిల్వ లేకుండా ఎపటికప్పుడు శుభ్రపరచుకొని జాగ్రత్త పడాలన్నారు. నిల్వ ఉన్న నీటిలో లార్వాను గుర్తించి ఇలాంటి వాటివల్ల సీజనల్ వ్యాధులు వస్తాయని ఇలాంటి వాటిని నిర్మూలించాలని అధికారులకు సూచించారు.జిల్లాలో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, పాడుబడిన బావులను, కూలిపోయే స్థితిలో ఉన్న ఇండ్లను తొలగించాలని, మలేరియా, డెంగీ ,టైఫాయిడ్ లాంటి సీజనల్ వ్యాధులు పొంచి ఉండే ప్రమాదం ఉన్నందున అధికారులు క్షేత్రస్థాయిలోకి వెళ్లి పరీక్షలు జరిపించాలని అన్నారు. వ్యక్తిగత పరిసరాల శుభ్రత పాటించాలని కాచి చల్లార్చిన నీటి మాత్రమే తాగాలని తెలిపారు. ప్రజల్లో సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలన్నారు.అల్పాహారం వేడి చేసిన భోజనం తీసుకోవాలన్నారు. నిలువ చేసిన పదార్థాలు బయట తినుబండాలకు దూరంగా ఉండి ప్రజల ఆరోగ్యాన్ని రక్షించుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో నర్సాపూర్ఏరియాసుపత్రి సూపరిండెంట్,అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# వీటి రోడ్డు పనులను ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం... సంగారెడ్డి జిల్లా మున్సిపాలిటీలోని 28వ వార్డులో ఉన్న చానక్క పూరి కాలనీలో 40 లక్షలతో బీటీ రోడ్డు పనులను మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి మంగళవారం ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు తెలిపారు. పనులు నాణ్యతగా చేయాలని కాంట్రాక్టర్లను సూచించారు. ఏకాంట్రాక్టర్ అయినా పనులు నాణ్యత లోపం చేస్తే వారికి బిల్లు చేసేది ఉండదని ఆమె కఠినంగా తెలిపారు. చాణక్యపురి కాలనీవాసులు అందరు కలిసి ఆమెను పరిశుభ్రత గురించి అడిగి తెలుసుకున్నారు. చెత్త బండి వాళ్ళు రోజు రావడం లేదని ఒక రోజు తప్పించి ఒకరోజు రావటం వల్ల చెత్తను వేయడం కుదరటం లేదని రోజు వచ్చేలా చూడమని వారు కోరారు. అలాగే మురికి నీరు నిలవకుండా మ్యానువల్స్ మరియు మోరీలకు కాలువలను శుభ్రం చేయాలని మున్సిపల్ చైర్మన్ వాళ్లు కోరారు. ప్రదీకాలానికి ఒక చెత్త బండి పెట్టామని ప్రతిరోజు వస్తారని ఇకనుంచి ఏమి చెంత వద్దని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఉమామహేశ్వరి పక్కవాడు కౌన్సిలర్లు కూడా పాల్గొన్నారు.

# అదనపు బాధ్యతలు చేపట్టిన డిఐఈఓ గా మాదవి



వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి:జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్( డిఐఈఓ)గా మెదక్ లోని బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మాధవి మంగళవారం అదనపు బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు ఇక్కడ డిఐఈఓ గా పనిచేసిన సత్యనారాయణ ఈ నెలాఖరున ఉద్యోగ విరమణ చేపడుతున్న నేపథ్యంలో జిల్లా లో సీనియర్ ప్రిన్సిపాల్ గా ఉన్న మాదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో ఇంటర్మీడియట్ విద్య బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. ఇంటర్ ఫలితాల్లో మెదక్ జిల్లాను అగ్రగామిగా నిలిపేందుకు తనవంతు ప్రయత్నిస్తానని ఆమె తెలిపారు. నిబంధనలకు విరుద్దంగా ఉండే కళాశాలలపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా కళాశాలలు నిర్వహించాలన్నారు. ప్రభుత్వ కళాశాలల్లో చదివే విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ గవర్నమెంట్ లెక్చరర్స్ అసోసియేషన్ (టిజీఎల్ఏ) రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ శ్రీపతి సురేష్ బాబు ఆధ్వర్యంలో సంఘం నేతలు కలిసి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో టిజీఎల్ఏ జిల్లా అధ్యక్షులు ఉస్మాన్, ప్రధాన కార్యదర్శి వేణు మాధవ్, కోశాధికారి సంజీవ్ జిల్లా నాయకులు అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ పట్టణ పోలీస్ స్టేషన్ లో పీస్ కమిటీ సమావేశం..



వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి:రాబోయే గణేష్ ఉత్సవాల సమన్వయ సమావేశంహాజరైన పలువురు గ్రామ పెద్దలు నాయకులు తదితరులు ప్రజాక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని అన్ని కులాల మత పెద్దలతో మెదక్ పట్టణ పోలీస్ స్టేషన్లో పీస్ కమిటీ సమావేశం ఏర్పాటు పోలీస్ శాఖకు సహాయంగా ఉండి గణేష్ పండుగను ఆనందంగా నిమర్జనం చేయాలని మండపాల నిర్వాహకులకు సూచనలు .సమస్యాత్మక ప్రాంతాలు ఉంటే భద్రత అవసరమైన చోట్ల ప్రత్యేక పికెట్ ఏర్పాటుసామాజిక మాధ్యమాల్లో తప్పుడు వదంతులు నమ్మవద్దని, సామాజిక మాధ్యమాల్లో తప్పుడు పోస్టులు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని, తప్పుడు ప్రచారం చేసే వారిపై చట్టపరమైన చర్యలుజిల్లా ఎస్.పి. డి.ఉదయ్ కుమార్ రెడ్డి. మంగళవారం మెదక్ పట్టణ పోలీస్ స్టేషన్ లో పీస్ కమిటీ మీటింగ్ మెదక్ డి.ఎస్.పి .ప్రసన్న కుమార్ మరియు మెదక్ పట్టణ సీఐ శ్రీ.నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్.పి. డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి. .డి.ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.గణేష్ ఉత్సవాలకు సంబంధించి పలు సూచనలు చేయడమైనది. మెదక్ జిల్లా చాలా ప్రశాంతమైన జిల్లా అని గణేష్ ఉత్సవాలను ప్రజలు శాంతియుతంగా జరుపుకోవాలని, సామాజిక మాధ్యమాల్లో తప్పుడు వదంతులు నమ్మవద్దని, సామాజిక మాధ్యమాల్లో తప్పుడు పోస్టులు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని, తప్పుడు ప్రచారం చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.వినాయక మండపాల నిర్వాహకులకు మండపాల నిర్వహణకు పర్మిషన్లు కచ్చితంగా తీసుకోవాలని తెలిపారు. పోలీస్ శాఖ కు సహాయంగా ఉండి గణేష్ పండుగను ఆనందంగా నిమర్జనం చేయాలని మండపాల నిర్వాహకులకు తెలిపారు. గణేష్ మండపాల వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి. మండపాల వద్ద అసంగీక కార్యకలాపాలు జరిపితే కఠిన చర్యలు 9 రోజులు మండపాల వద్దకు రాత్రి పోలీస్ పెట్రోలింగ్ ఈ సంవత్సరం వినాయక చవితి నవ రాత్రులు తేదీ:07-09-2024 నుండి విగ్రహాల స్థాపనతో ప్రారంభమై తేదీ:17-09-2024 న శోభాయాత్ర ఊరేగింపుతో ముగుస్తుంది. ఇట్టి శోభయాత్ర జరుపుకోను సమయంలో ప్రజాక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని అన్ని కులాల మత పెద్దలతో షాద నగర్ పోలీస్ స్టేషన్లో పీస్ కమిటీ సమావేశం ఏర్పాటు చేసినామాని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జరుపుకునే అతి పెద్ద పండుగలలో గణేష్ పండుగ ఒకటని గణేష్ ఉత్సవాల సందర్భంగా శాంతిభద్రతల సమన్య తలెత్తకూడదని, ఈ విషయంలో అధికారులు, సిబ్బంది కలిసి పనిచేయాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుత వాతావరణంలో వేడుకలు జరిగేలా భద్రతా చర్యలు చేపడుతున్నామని గణేశ విగ్రహాల ప్రతిష్ఠాపనకు సంబంధించి ఇన్స్పెక్టర్లు ముందుగా నిర్వాహకులతో సమావేశమై ఏర్పాట్లను సమీక్షించాలని తెలిపారు.ఆయా ప్రాంతాల్లోని ఇతర ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేసుకోవాలని, నిర్వహణ, భద్రతకు సంబంధించి మున్సిపల్, అగ్నిమాపక, నీటి పారుదల శాఖ, వైద్య, విద్యుత్, రవాణా తదితర శాఖల అధికారులతో సమన్వయ సమావేశాలు నిర్వహించాలనిఅధికారులను ఆదేశించారు.నిమజ్జనానికి వచ్చే భక్తులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, శాంతి భద్రతల విషయంలో అప్రమత్తంగా ఉండాలని విజిబుల్ పోలీసింగ్‌కు అత్యంత ప్రాధాన్యత ఉంటుందని గణేష్ మండపంలో రోజంతా కనీసం ఇద్దరు వాలంటీర్లు ఉండేలా నిర్వాహకులు చూడాలని, మండపాల్లో షార్ట్ సర్క్యూట్ జరగకుండా నాణ్యమైన వైర్లను మాత్రమే వాడాలని ఎస్పి సూచించారు. గణేష్ మండపాల నిర్వాహకుల వివరాలు, ఫోన్ నంబర్లు, కమిటీ వివరాలు, మండపాల ఇన్‌ఛార్జ్ ఫోన్ నంబర్లతో కూడిన ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని విద్యుత్ ప్రమాదాలు, ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలోని గణేష్ మండపం నిర్వహణ కమిటీ వివరాలను సేకరించి సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు వినాయక మండపాల దగ్గర ఘర్షణలు జరగకుండా నివారణ చర్యలు చేపట్టాలని, సమస్యాత్మక ప్రాంతాలు ఉంటే భద్రత పెంచాలని, అవసరమైన చోట్ల ప్రత్యేక పికెట్ ఏర్పాటు చేస్తామన్నారు.గణేష్ ఉత్సవాలను ప్రజలు శాంతియుతంగా జరుపుకోవాలని, సామాజిక మాధ్యమాల్లో తప్పుడు వదంతులు నమ్మవద్దని, సామాజిక మాధ్యమాల్లో తప్పుడు పోస్టులు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని, తప్పుడు ప్రచారం చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మల్లికార్జున్ గౌడ్ మున్సిపల్ వైస్ చైర్మన్ గారు బీజేపీ మెదక్ I/c పంజా విజయ్‌కుమార్ కౌన్సిలర్లు ప్రభు రెడ్డి లక్ష్మీనారాయణ గౌడ్ వంజరి రాజు బొద్దుల కృష్ణ అవారి శేఖర్ ఎకె. రెడ్డి కసపురం మధు రామగిరి శ్రీనివాస్ గంగాధర్ అరిఫ్ హుస్సియన్ (ఎడ్గా అధ్యక్షుడు) అరెల్ల అరవింద్ గౌడ్ (భజరాండల్) సయ్యద్ మున్నా (మాజీ కౌన్సిలర్) జాయ్ ముర్రే (CSI) శాంసన్ సందీప్ (CSI) అహ్మద్ (కాంగ్రెస్) తదితరులు పాల్గొన్నారు.

# విజృంభిస్తున్న విష జ్వరాలు తస్మాత్ జాగ్రత్త.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం... సంగారెడ్డి జిల్లాలో ఉమ్మడి మెదక్ జిల్లాలో విష జ్వరాలుబిస్తున్నాయి దీంతో సంగారెడ్డి మెదక్ జిల్లాలోని ఆసుపత్రి రోగులతో కిటకిటలాడుతున్నాయి. జిల్లాలో ఇప్పటికే దేన్గుతూ ముగ్గురు మృతి చెందారు రెండు నెలల్లో ఇప్పటివరకు సంగారెడ్డిలో 126 మెదక్లో 26 సిద్దిపేటలో 56 డెంగ్యూ కేసులు నమోదయ్యాయి. గ్రామాలలో తండాలలో పరిస్థితి మరి దారుణంగా ఉంది అని తెలిపారు. జ్వరం రాంగనే మరియు దేన్గ జ్వరం అనేది నిర్ధారణ చేసుకోవాలి ప్రతి 200 మందిలో 13 మందికి పాజిటివ్ వస్తుంది. దీంతో జ్వరం వస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే డెంగు పరీక్షలు చేయించాలని వైద్యులు హెచ్చరించారు. లేదంటే నాలుగు ఐదు రోజుల్లో పరిస్థితి విషమించే ప్రమాదం ఉంటుందన్నారు. డెంగు కారణమైన టైగర్ దోమ నీటిలో పెరిగి ఎక్కువ కొడుతుంది కాబట్టి డెంగ్యూ ఫీవర్ ఎవరినైనా రెండోసారి సూక్తి, మొదటిసారి కంటే తీవ్రంగా ఉండొచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు. డెంగీ వైరస్ లో నాలుగు రకాలు ఉన్నాయి ఒక రకం వైరస్ లో ఒక్కసారి దలిలి వస్తుంది మొదటిసారి ఒక వేరియంట్ సోకి, రెండోసారి వేరియంట్ వల్ల జ్వరం వస్తే మాత్రం ప్రమాదకరం. ఎందుకంటే శరీరంలో ఒక వేరియంట్ లోకి వ్యతిరేకంగా వృద్ధి చెందిన రోగ నిరోధక శక్తి రెండోసారి పనిచేయడం అనుమానమే అని వైద్యులు చెబుతున్నారు. అలాగే జిల్లా వైద్యనిపుణులు కూడా వెంటనే వైద్య పరీక్షలు చేసుకోవాలని తెలుపుచున్నారు. ప్రస్తుతం డెంగు కేసులు పెరుగుతుండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. రెండవసారి డెంగ్యూ బారిన పడడం ప్రమాదకరమని హెచ్చరిస్తున్నారు. వారిలో తీవ్రమైన కడుపునొప్పి, నిరంతర వాంతులు, శ్వాస ఇబ్బందులు, చిగుళ్ళు ముక్కు నుంచి రక్తస్రావం, అలసట సోకిన ఆడ లేడీస్ దోమలు కుట్టడం ద్వారా వ్యాపిస్తుందని సైరైన చికిత్స ద్వారా రోగి ప్రాణాపాయం నుంచి బయటపడవచ్చు అని వైద్యులు తెలుపుతున్నారు.



# బస్సుల కోసం విద్యార్థుల రాస్తారోకో

:పాఠశాల, కళాశాల సమయాలకు బస్సులు నడపాలని డిమాండ్ చేస్తూ జహీరాబాద్-బీదర్ రోడ్డుపై విద్యార్థులు మంగళవారం రాస్తారోకో చేపట్టారు. జహీరాబాద్ మండలం కొత్తూరు(బి)లో రోడ్డుపై బైఠాయించి వాహన రాకపోకలను అడ్డుకున్నారు. జహీరాబాద్-బీదర్ అంతర్రాష్ట్ర రహదారిపై రాస్తారోకోతో కిలోమీటర్ మేర వాహన రాకపోకలు నిలిచిపోయాయి. ఆర్టీసీ అధికారుల హామీతో ఆందోళన విరమించారు.

# కస్తూర్బా పాఠశాలకు రూ.17 లక్షల నిధులు

జిల్లాలోని 17 కస్తూర్బా పాఠశాలకు డైట్ చార్జీల కింద 17 లక్షల రూపాయల నిధులు విడుదల చేసినట్లు డీఈవో వెంకటేశ్వర్లు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. జూన్ నెలకు సంబంధించిన నిధులు విడుదల చేసినట్లు చెప్పారు. నేరుగా కస్తూర్బా పాఠశాల ఖాతాలో నిధులు జమ చేస్తామని పేర్కొన్నారు.

# నకిరేకల్ గురుకులంలో స్పాట్ కౌన్సిలింగ్

నకిరేకల్ పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాలలో ఈ విద్యా సంవత్సరంలో ఇంటర్ మొదటి సంవత్సరంలో ప్రవేశానికి స్పాట్ కౌన్సిలింగ్ బుధవారం నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ శోభారాణి తెలిపారు. సీఈసీ, వీఓసీ-పీఎస్ టీటీ మిగిలిన సీట్లు భర్తీ చేయనున్నట్లు తెలిపారు. పదో తరగతిలో ఉత్తీర్ణులైన విద్యార్థినీలు కౌన్సిలింగ్ లో పాల్గొనేందుకు అర్హులని ఒరిజినల్ సర్టిఫికెట్లతో సకాలంలో హాజరు కావాలని కోరారు.

# యాదాద్రి క్షేత్రంలో రుద్ర హోమం

భువనగిరి, ఆగస్టు27(వుదయం ప్రతినిధి): యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి కొండపై వేంచేసి ఉన్న శ్రీ పర్వతవర్ధిని రామలింగేశ్వర స్వామి ఆలయములో ఆలయ అర్చకులు మంగళవారం నిత్య రుద్ర హోమం ఘనంగా నిర్వహించారు. ముందుగా గణపతి ఆరాధన చేసి రుద్రుడికి, హోమ ద్రవ్యాలతో పూర్ణాహుతి చేశారు. వెయ్యి రూపాయల టికెట్ పొంది హోమంలో పాల్గొన్న భక్తులకు లడ్డు ప్రసాదం, శేష వస్త్రం, కనుమతో పాటు స్వామివారి వేద ఆశీర్వచనాలు అందజేశారు.

# అమృత్ స్కీంతో మున్సిపల్ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు

అమృత్ స్కీంతో మున్సిపల్ పరిధిలొని ప్రజలకు స్వచ్ఛమైన తాగునిరు అందిస్తామని ఎలారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు అన్నారు. మంగళవారం మున్సిపల్ పరిధిలో 35కోట్లతో అమృత్ 2. 0 స్కీం ద్వారా నీటి సరఫరా పనులకు ఎమ్మెల్యే మదన్ మోహన్ శంకుస్థాపన చేశారు. అమృత్ స్కీం ద్వారా నీటి అవసరాలకోసం 4ఈఎల్ ఎస్ ఆర్ వాటర్ ట్యాంక్ లతో 47కిలో మీటర్ల పైప్ లైన్ తో ప్రతి ఇంటికి నల్ల కనెక్షన్ ఇవ్వబోతున్నాం అన్నారు.

# ఈఎస్ఐ డిస్పెన్సరీలో ఔషధాల కొరత

గ్రేటర్ పరిధిలోని ఈఎస్ఐ డిస్పెన్సరిలో ఔషధాల కొరతతో రోగులు ఇబ్బందులు పడుతున్నారు. నాలుగైదు రకాల మాత్రలు రాస్తే రెండింటిని ఇస్తున్నారు. కొన్ని కేంద్రాల్లో బీపీ, షుగర్ వ్యాధులకు సంబంధించి మందులు ఇవ్వడం లేదని రోగులు మంగళవారం వాపోతున్నారు. అధిక రక్తపోటు, మధుమేహం, నొప్పి నివారణ, యాంటాసిడ్ లాంటి మందులూ అందుబాటులో లేకపోవడంతో రోగులు గగ్గోలు పెడుతున్నారు.

# హైడ్రా కొత్త నిర్ణయం...

:చెరువులు, ప్రభుత్వ భూముల పరిరక్షణ కోసం ఏర్పడిన హైడ్రా సరికొత్త ఎత్తుగడతో ముందుకు వెళ్తుంది. ఇప్పటికే 18 చోట్ల 166 నిర్మాణాలను నేలమట్టం చేశారు. కూల్చివేతకు ఇచ్చిన కాంట్రాక్టులో శిథిలాల తొలగింపు ఒక భాగంగా చేశామని రంగనాథ్ మంగళవారం తెలిపారు. ఎఫ్టీఎల్, బఫర్ జోన్లోని అక్రమ నిర్మాణాలతో ప్రభుత్వానికి కలిగిన నష్టాన్ని నిర్మాణదారుల నుంచే వసూలు చేయాలనుకుంటోంది. దీనిపై ప్రభుత్వానికిలేఖ రాయనుంది.

# దివ్యాంగులకు ఎలక్ట్రికల్ ట్రై సైకిళ్ల పంపిణీ

: ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి



జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి చేతుల మీదుగా మంగళవారం 20 మంది దివ్యాంగులకు ఎలక్ట్రికల్ ట్రై సైకిళ్లను అందజేశారు. హైదరాబాద్ కు చెందిన అలింకో సంస్థ ద్వారా ప్రభుత్వ గుర్తుంపు పొందిన సదరం సర్టిఫికెట్ 80 శాతం వైఖల్యం కలిగి ఉన్న దివ్యాంగులకు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమం గద్వాల జిల్లా దివ్యాంగుల సేవసంఘమ్ అధ్యక్షులు టెంకాయల చంటి పాల్గొన్నారు.

# దుబ్బాకలోని క్యాంపు కార్యాలయంలో సంక్షేమ హాస్టల్స్ సలహా కమిటీ సమావేశంలో పాల్గొన్న కొత్త ప్రభాకర్ రెడ్డి



వాస్తవ తెలంగాణ సిద్దిపేట జిల్లా బ్యూరో:సిద్దిపేట జిల్లా దుబ్బాక ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో. ఎన్నికల్లో నోటికొచ్చిన హామీలు ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి నేడు అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యాడని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఏద్దేవా చేశారు దుబ్బాకలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో ఆయన మాట్లాడుతూ హామీలు నెరవేర్చే సత్తా లేకనే.. సీఎం రేవంత్ రెడ్డి హైడ్రా పేరిట రాజకీయాలు చేస్తున్నాడన్నారు. 8 మాసాలలో కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా చేసిందేమి లేదని, ఉన్న వ్యవస్థను నాశనం చేశారన్నారు.ఏ గ్రామానికి వెళ్లినా పారిశుధ్యం పడకేసిందని, ప్రజలు జ్వరాలతోఅల్లాడుతున్నారన్నారు. కెసిఆర్ హయాంలో వైద్య వ్యవస్థ బ్రహ్మాండంగా పనిచేసిందని, నేడు ఆసుపత్రులు కుంటు పడ్డాయని, రోగులు నానావస్థలు పడుతున్నారన్నారు.రుణమాఫీ విషయంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు.అధికారుల సమీక్ష సమావేశం లో కేవలం 60 శాతం మాత్రమే రుణమాఫీ అయిందని తెలిపారన్నారు.లి రుణమాఫీ కోసం రైతులు పడరాని పాట్లు పడుతున్నారని, వారికోసం హెల్ప్ డెస్క్ గ్రామాలలో పట్టణాలలో ఏర్పాటు చేసి త్వరిత గతిన రెండు లక్షల రుణమాఫీ ఆంక్షలు లేకుండా అమలు చేయాలన్నారు. పంట మధ్యలోకి వొచ్చినా రైతు భరోసా ఇవ్వడం లేదని రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. విద్యుత్ వ్యవస్థను నిర్వీర్యం చేశారని, ఒక స్తంభం కూడా ఇవ్వడం లేదన్నారు. కొత్త పించిన్ దేవునికి ఎరుక పాత పించిన్ సకాలంలో వేయాలన్నారు. సంక్షేమ హాస్టళ్ళలో సమస్యలు రాజ్యమేలుతున్నాయని, బెడ్స్ లేవని, కాస్మోటిక్ కు బిల్స్ ఇవ్వడం లేదన్నారులి పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బీ రోడ్లు దెబ్బతిన్నాయని, చెట్ల కొమ్మలు రోడ్డు మీదికి వొస్తే తొలగించే వారు లేరన్నారు. ప్రజల పక్షాన మరో తెలంగాణ ఉద్యమం తరహాలో ఉద్యమం నిర్మిస్తామని హెచ్చరించారు. బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రొట్టె రాజమౌళి పంతులు, మనోహర్ రావు, అధికారులు ఏవో మల్లేశం ప్రవీణ్ కుమార్ ఎమ్మార్వో వెంకటరెడ్డి , మాజీ జెడ్పిటిసి రవీందర్ రెడ్డి, కొత్త కిషన్ రెడ్డి కౌన్సిలర్లు ఇల్లెందులశ్రీనివాస్, దేవుని లలిత,బాలకృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# సార్వత్రిక విద్య ద్రాపౌట్ విద్యార్థులకు ఓ వరం లాంటిది ఎంతో సులభమైనది

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు, ఓపెన్ స్కూల్ ప్రాధాన్యత పై అవగాహనలో భాగంగా మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఓపెన్ టెన్త్ , ఇంటర్లో ప్రవేశాలకు సంబంధించిన పోస్టర్,బ్రోచర్, ప్రాస్పెక్టస్ ను జిల్లా విద్యాశాఖాధికారి రాజేందర్,ఓపెన్ స్కూల్ ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ మురాల శంకర్ రావు,తో కలిసి ఆవిష్కరించారు,అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ సామాజికంగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాలు, మహిళలు,వివిధ వృత్తి పనుల వారు తమకు ఇష్టమైన సబ్జెక్టులను ఎంపిక చేసుకొని ఆదివారాలు, సెలవు దినాలలో ముఖా ముఖి తరగతులకు హాజరై కోర్సు పూర్తి చేయవచ్చని అన్నారు, జిల్లా విద్యాశాఖాధికారి రాజేందర్ మాట్లాడుతూ ఓపెన్ టెన్త్,ఇంటర్లలో ప్రవేశాలు పొందగోరే అభ్యర్థులు అధ్యయన కేంద్రాల కోఆర్డినేటర్లను సంప్రదించి వారి సూచనల మేరకు ఆన్లైన్లో సంబంధిత రుసుము చెల్లించి ప్రవేశాలు పొందాలన్నారు. ఓపెన్ స్కూల్ వరంగల్ ఉమ్మడి జిల్లా కో ఆర్డినేటర్ మురాల శంకర్ రావు మాట్లాడుతూ ప్రవేశాలకు సెప్టెంబర్ 10వ తేది వరకు అవకాశం ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల రవిందర్ రెడ్డి, అసిస్టెంట్ కార్యదర్శి శనిగరం భద్రయ్య,మండల నోడల్ అధికారి అశోక్, పరీక్షల సహాయకులు కుసుమ కృష్ణమోహన్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు అన్ని వైద్య సేవలు అందించాలి

: జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి సిద్దప్ప



జోగులాంబ గద్వాల జిల్లా జిల్లావైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో డిఎంహెచ్ఓ సిద్ధప్ప ఆధ్వర్యంలో మంగళవారం వివిధ ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ నందు పనిచేసే సిబ్బంది అందరికీ జిల్లా లెవెల్ ఓరియంటేషన్, కాంప్రహెన్సివ్ ప్రైమరీ హెల్త్ కేర్, మరియు హెచ్ఐవి ఎయిడ్స్, దిశా ప్రోగ్రాం పై సమీక్షా సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ సిద్దప్ప మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ఇట్టి ప్రోగ్రామ్లపై అవగాహన కలిగి ఉండాలని, హెచ్ఐవి ఎయిడ్స్ నందు, అన్ని విషయాలు తెలుసుకుని, ప్రజలకు వైద్య సేవలు అందించాలని అయన తెలిపారు.ఈ కార్యక్రమం లో డిప్యూటీ సివిల్ సర్జన్ డాక్టర్ సంధ్యా కిరణమైయి,
డిపిఎం మాధవి, డిడియం రామాంజనేయులు,కళ్యాణి, జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్ శ్యాంసుందర్, బిఏఎంఎస్ డాక్టర్లు, మరియు ఎయిడ్స్ దిశా ప్రోగ్రాంనకు సంబంధించిన సిబ్బంది రాఘవేంద్ర రెడ్డి సి ఎస్ ఓ, రమేష్ సిపిఎం, సాయికుమార్ డిఎండిఓ పాల్గొన్నారు.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794



# దంచికొడుతున్న భారీ వర్షాలు

న్యూఢిల్లీ : రుతుపవనాల సీజన్‌తో పాటు మధ్యప్రదేశ్, రాజస్థాన్‌ల్లో విస్తరించిన తీవ్ర అల్పపీడనం కారణంగా దేశంలో అనేక రాష్ట్రాల్లో భారీ వర్షాలు దంచికొడుతున్నాయి. గుజరాత్ నుంచి త్రిపుర వరకూ, బెంగాల్ నుంచి మహారాష్ట్ర వరకూ భారీ వర్షాలు ముంచెత్తుతున్నాయి. ఈ నెల 19 నుంచి కురుస్తున్నా ఈ భారీ వర్షాలు ఈ నెల 30 వరకూ కొనసాగుతాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. రుతుపవనాల ప్రభావం నుంచి ఢిల్లీ కూడా బయటపడలేదు. ఢిల్లీలో ప్రధాన రహదారులన్నీ జలమయ్యాయి. ఉత్తర బంగాళాఖాతంలో ఏర్పడిన తుపాను వాయుగుండం వలన బెంగాల్‌లో అనేక జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. త్రిపురలో భారీ వర్షాలకు ఈ నెల 19 నుంచి 26 మంది మరణించారు. కనీసం 1.17 లక్షల మంది నిరాశ్రయులయ్యారు.

త్రిపురలో పూర్తిస్థాయి సంక్షోభ పరిస్థితి నెలకొంది. భారీ వర్షాల కారణంగా మౌలిక సదుపాయాలు, ఆస్తులు, పంటలకు రాష్ట్రంలో దాదాపు రూ.15 వేల కోట్ల నష్టం వాటిల్లిందని అధికారులు అంచనా వేస్తున్నారు. మహారాష్ట్రలో భారీ వర్షాలకు గోదావరి నది పొంగిపొర్లుతోంది.

# బాల రాముడి ప్రాణ ప్రతిష్ట వేడుకకు రూ.113 కోట్లు



న్యూఢిల్లీ : అయోధ్య గుడిలో బాల రాముడి ప్రాణ ప్రతిష్ట కార్యక్రమానికి రూ.113 కోట్లు ఖర్చయ్యాయి. శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఈ విషయాన్ని వెల్లడించినట్టు ఒక ఆంగ్ల వార్త సంస్థ నివేదించింది. ఈ ఏడాది జనవరి 22న అట్టహాసంగా జరిగిన ఈ వేడుకకు పలు రంగాలకు చెందిన ప్రముఖులు హాజరైన విషయం విదితమే. గుడి నిర్మాణం కోసం రూ.1800 కోట్లు ఖర్చు చేసినట్టు ట్రస్ట్ ఇటీవలి సమావేశంలో వెల్లడించింది. ఈ ఏడాది చివరి నాటికి రూ.670 కోట్లు అదనంగా ఖర్చవుతాయని అంచనా. 2023-24 ఆర్థిక సంవత్సరానికి వార్షిక ఖాతాలను బోర్డు ట్రస్టీలు చూస్తున్నారు. సెప్టెంబర్‌లో ట్రస్ట్ ఆదాయపు పన్నును దాఖలు చేయనున్నది. గత నాలుగేళ్లలో రాముడి గుడికి దాదాపు 20 కిలోల బంగారం, 13 క్వింటాళ్ల వెండిని భక్తులు సమర్పించినట్టు ట్రస్ట్ వెల్లడించింది. ఈ ఏడాది ఏప్రిల్ 1 నుంచి 2025 మార్చి 31 మధ్య అంచనా వ్యయం రూ.850 కోట్లని ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చంపత్ రారు చెప్పారు. 2023-24 ఆర్థిక సంవత్సరం కోసం మొత్తం రూ.676 కోట్లు ఖర్చైనట్టు ట్రస్ట్ వివరించింది. ఇదే కాలానికి మొత్తం రూ.363.34 కోట్లు ఆదాయం వచ్చినట్టు తెలిపింది. ఇందులో రూ.204 కోట్లు బ్యాంకు వడ్డీలు, రూ.58 కోట్లు విరాళాల ద్వారా వచ్చి చేరినట్టు ట్రస్ట్ ప్రకటించింది.

# డొనాల్డ్ ట్రంప్‌కు మద్దతుగా డెమొక్రాటిక్ పార్టీ మాజీ నేత తులసి గబ్బార్డ్

అమెరికా మాజీ కాంగ్రెస్ మహిళ, డెమొక్రాటిక్ పార్టీ మాజీ నేత తులసి గబ్బార్డ్ నవంబర్‌లో జరగబోయే అధ్యక్ష ఎన్నికల్లో మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించింది. ఈ విషయాన్నీ నేషనల్ గార్డ్ అసోసియేషన్ సమావేశంలో వెల్లడించింది. అమెరికా ప్రపంచంలోని అనేక ప్రాంతాలలో బహుళ యుద్ధాలను ఎదుర్కొంటోందని , అలాగే అమెరికా అణు యుద్ధం అంచుకు దగ్గరగా ఉందని గబ్బర్డ్ చెప్పారు. అధ్యక్షుడు ట్రంప్‌ను వైట్‌హౌస్‌కి తిరిగి పంపడానికి నేను చేయగలిగినదంతా చేయడానికి సిద్ధంగా ఉన్నానని ,ట్రంప్ వైట్ హౌస్ లో కమాండర్-ఇన్-చీఫ్‌గా మాకు సేవ చేయగలడని ఆమె పేర్కొంది. అలాగే వచ్చే ఎన్నికల్లో ట్రంప్ గెలిస్తే ప్రస్తుతం అమెరికా ఎదుర్కొంటున్న సమస్యల నుంచి బయట పడేస్తారని తులసి గబ్బార్డ్ అన్నారు. కాగా గబ్బార్డ్ 2020లో డెమొక్రటిక్ పార్టీని విడిచి పెట్టి రిపబ్లిక్ పార్టీ లో చేరారు. ట్రంప్ , హారిస్ మధ్య వచ్చే నెల డిబేట్లలో ట్రంప్ సలహాదారుగా తులసి వ్యవరించనున్నారు. కమలా హారిస్‌పై చర్చలో తన దాడులకు పదును పెట్టేందుకు ట్రంప్ తులసి గబ్బార్డ్‌ను తీసుకువచ్చారని న్యూయార్క్ టైమ్స్ గతంలోనే నివేదించింది. ముఖ్యంగా ట్రంప్ మొదటి సారిగా ఎన్నికల ప్రత్యర్థిగా ఒక మహిళతో తలపడుతున్న తరుణంలో గబ్బర్డ్ యొక్క అనుభవం, సూచనలు ట్రంప్ కు ఉపయోగపడుతాయని న్యూయార్క్‌టైమ్స్ పేర్కొంది.



# మోడీ ఉక్రెయిన్ పర్యటనపై అమెరికా ప్రశంసలు

ప్రధాని నరేంద్ర మోడీ ఉక్రెయిన్ పర్యటనపై అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ స్పందించారు. మోడీతో, బైడెన్ ఫోన్ కాల్ లో మాట్లాడినట్లు వైట్ హౌజ్ ఓ ప్రకటన విడుదల చేసింది. మోడీ ఉక్రెయిన్ పర్యటన, సెప్టెంబర్‌లో జరగనున్న ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సమావేశాలపై ఇరువురు నేతలు చర్చించినట్లు పేర్కొంది. మరోవైపు, మానవతా సాయానికి మోడీ మద్దతుగా నిలిచారని బైడెన్ పేర్కొన్నారు. "పోలండ్, ఉక్రెయిన్ పర్యటన గురించి చర్చించడానికి మోడీతో ఫోన్‌లో మాట్లాడాను. ఆయన శాంతి సందేశం, మానవతావాద మద్దతు ప్రశంసనీయం. ఇండో-పసిఫిక్‌లో శాంతి, శ్రేయస్సుకు దోహదపడేందుకు క్వాడ్ వంటి ప్రాంతీయ సమూహాలతో సహా భారత్ తో కలిసి నిబద్ధతతో పనిచేస్తాం " అని బైడెన్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. బంగ్లాదేశ్ లో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులపైనా ఇరువురు నేతలు చర్చించుకున్నట్లు మోడీ వెల్లడించారు. బంగ్లాలోని హిందువులు, మైనారిటీలందరికీ భద్రత కల్పించేలా చూడాలని కోరారు. ఫోన్ సంభాషణలో ప్రాంతీయ, జాతీయ, అంతర్జాతీయ పరిణామాలెన్నో సమగ్రంగా చర్చకు వచ్చాయని, పరస్పరం అభిప్రాయాలు పంచుకున్నామని మోడీ సోషల్ మీడియా ఎక్స్ వేదికగా తెలిపారు. గత నెలలో మోడీ చేపట్టిన రష్యా పర్యటనపై అమెరికా సహా ప్రపంచదేశాలు అసహనం వ్యక్తం చేశాయి. ఇలాంటి టైంలో మోడీ ఆగస్టు 23న ఉక్రెయిన్ లో పర్యటించారు. రష్యాతో చర్చలు జరిపి ఓ పరిష్కారానికి రావాలని.. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీకి మోడీ సూచించారు.

# నార్త్ కొరియా చేతికి చేరిన మరో ప్రమాదకరమైన ఆయుధం..!

ఉత్తర కొరియా ఈ పేరు వినగానే ఆ దేశ అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్ గుర్తొస్తారు. ప్రస్తుతం ప్రపంచంలో ఉన్న అగ్రనేతల్లో కిమ్ జోంగ్ ఉన్ ఒకరు. ఇప్పటికే ఉత్తర కొరియా అమ్ములపొదిలో చాలా ప్రమాదకరమైన ఆయుధాలున్నాయి. తాజాగా మరో ప్రమాదకరమైన ఆయుధం నార్త్ కొరియా అమ్ములపొదిలోకి వచ్చి చేరింది. కొత్తగా సూసైడ్ డ్రోన్లను నార్త్ కొరియా తయారు చేస్తున్నది. ఆదివారం ఈ డ్రోన్ పనితీరును కిమ్ స్వయంగా పరీక్షించారు. తమ దేశ మిలిటరీని బలోపేతం చేయడానికి ఈ డ్రోన్స్ ఆయుధాలను తయారు చేస్తున్నట్లు అధ్యక్షుడు కిమ్ తెలిపారు. సూసైడ్ డ్రోన్ల సంబంధించిన ఫొటోలతో ఉత్తర కొరియా మీడియా ఓ వీడియోను విడుదల చేసింది. ఈ పరీక్షలో భాగంగా పంట పొలాల మధ్య ఉంచిన యుద్ధ ట్యాంకును సూసైడ్ డ్రోన్ ధ్వంసం చేయడం ఫొటోలలో కనిపిస్తోంది. ఆదివారం రోజున నిర్వహించిన ఈ కార్యక్రమంలో పెద్ద పెద్ద యుద్ధ ట్యాంకులను ధ్వంసం చేయగల సామర్థ్యం ఉన్న డ్రోన్‌లు ప్రదర్శించారు. ఈ డ్రోన్‌ను ఎక్స్ షేప్‌లో ఉండే రెక్కలతో రూపొందించారు. మిగతా డ్రోన్లు లక్ష్యానికి నిర్దేశిత దూరంలో ఆగి క్షిపణి దాడి చేసి తిరిగొస్తాయి. అయితే, ఈ డ్రోన్ మాత్రం నేరుగా వెళ్లి లక్ష్యాన్ని ఢీకొట్టి పేలిపోతుంది. తద్వారా అక్కడ భారీ విధ్వంసం జరుగుతుంది. భూ ఉపరితలంతో పాటు సముద్ర ఉపరితలంలోని లక్ష్యాలను కూడా ఈ డ్రోన్లతో ఛేదించవచ్చని, సాధ్యమైనంత త్వరగా ఈ డ్రోన్‌లను తమ మిలిటరీలో చేర్చనున్నట్లు కిమ్ తెలిపారు. ఉక్రెయిన్, రష్యా వివాదం అంతర్జాతీయ దృష్టిని మళ్లించడంతో, కిమ్ తన యుద్ధ సామర్థ్యాలను బలోపేతం చేయడంపై దృష్టి సారించినట్లు నిపుణులు చెబుతున్నారు. అమెరికా, దక్షిణ కొరియా దేశాలు సైనిక విన్యాసాలు నిర్వహించిన తరుణంలో కిమ్ దక్షిణ కొరియాను లక్ష్యంగా చేసుకుని ఆయుధాగారాన్ని విస్తరిస్తున్నారు. మరి కిమ్ చేపట్టిన ఈ చర్యపై అమెరికాతో పాటు దక్షిణ కొరియా ఎలా స్పందిస్తుందో చూడాలి.

# కంగన 'ఎమర్జెన్సీ'కి వ్యతిరేకంగా వీడియో వార్నింగ్..

బీజేపీ ఎంపీ, బాలీవుడ్ నటి కంగనా రనౌత్ సంచలనాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారారు. తాజాగా ఆమె మరోసారి పోలీసులను ఆశ్రయించారు. ఇంతకీ ఎందుకు అనుకుంటున్నారా ? తాను నటిస్తున్న తదుపరి మూవీ 'ఎమర్జెన్సీ' గురించి ఆమె పోలీసులను సంప్రదించారు. వివరాలివీ.. 'ఎమర్జెన్సీ' అనే టైటిల్‌తో కంగనా రనౌత్ ప్రధాన తారగా ఒక సినిమాను నిర్మించారు. ఈ సినిమాలో ఇందిరాగాంధీ పాత్రను కంగన పోషిస్తున్నారు.

త్వరలోనే ఈ సినిమా రిలీజ్ కాబోతోంది. ఈ సినిమాకు సంబంధించిన ట్రైలర్ ఇటీవలే విడుదలైంది. ఆ వెంటనే సోషల్ మీడియాలో బెదిరింపు వీడియోలు రిలీజ్ అయ్యాయి. ఈ మూవీ విడుదలపై అభ్యంతరం తెలుపుతూ, కంగనా రనౌత్‌ను బెదిరిస్తూ కొందరు సోషల్ మీడియాలో వీడియోలు పోస్ట్ చేశారు. వాటిపై ఆగ్రహం వ్యక్తం చేసిన కంగన మంగళవారం ఉదయం పోలీసులకు కంప్లయింట్ ఇచ్చారు. ఆ వీడియోలు పెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. కంగనకు వ్యతిరేకంగా సోషల్ మీడియాలో పెట్టిన వీడియోలో ఆరుగురు యువకులు ఒక సర్కిల్‌లో కూర్చున్నారు. వారిలో ఇద్దరు నిహంగ్ సిక్కులలా డ్రెస్సులు వేసుకొని ఉన్నారు. ఆ ఇద్దరిలో ఒక వ్యక్తి మాట్లాడుతూ.. కంగనా రనౌత్ ఎమర్జెన్సీ సినిమాను సిక్కు సమాజం ఖండిస్తుందన్నాడు. ఆ సినిమాకు చెప్పులతో స్వాగతం లభిస్తుందని పేర్కొన్నాడు. ఈ వీడియోలో విక్కీ థామస్ సింగ్ అనే మరో వ్యక్తి మాట్లాడుతూ.. "ఒకవేళ ఎమర్జెన్సీ సినిమాలో ఖలిస్తానీ ఉగ్రవాది జర్నైల్ సింగ్ భింద్రన్ వాలేను ఉగ్రవాదిగా చూపిస్తే.. ఆ సినిమాలోని ప్రధాన పాత్ర (ఇందిరాగాంధీ)కు ఏం జరిగిందో గుర్తుకు తెచ్చుకోండి" అని వార్నింగ్ ఇచ్చాడు.



# లెఫ్టినెంట్ గవర్నర్ రాజీనామాకు ఆప్ డిమాండ్




లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా ఢిల్లీలోని రిడ్జ్ ప్రాంతంలో 1100 చెట్లు నరికివేతకు అనుమతులు ఇవ్వడంపై ఆప్ మంత్రి సౌరభ్ భరద్వాజ్ స్పందించారు. చెట్ల నరికివేత సరికాదన, దీనికి పరిష్మన్ ఇచ్చినందుకు గాను సక్సేనా తన పదవికి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. 'చెట్లను నరికిన కంపెనీ దాఖలు చేసిన అపిడవిట్‌లో వాస్తవాలు బయటపడుతున్నాయి. సుప్రీంకోర్టులో దాఖలు చేసిన అఫిడవిట్‌లో ఎల్‌జీ ఫిబ్రవరి 3న సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్సెస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ రహదారిని సందర్శించి, ROW (రైట్ ఆఫ్ వే)లో చెట్లను తొలగించాలని ఆదేశించినట్లుగా ఉంది. ఎల్‌జీ అక్కడికి వెళ్లారని, రోడ్డు మార్గంలో ఉన్న చెట్లన్నింటినీ నరికి వేయాలని ఆదేశించినట్లు డీడీఏ నుంచి వచ్చిన ఈ-మెయిల్‌లో స్పష్టంగా ఉంది. ఇంతకన్నా పెద్ద ఆధారం ఇంకేం కావాలి? ఢిల్లీలో ఎల్‌జీ, బీజేపీ వ్యవహారం ఢిల్లీ ప్రజల ముందు బయటపడింది. అందువల్ల ఎల్‌జీ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలి" అని డిమాండ్ చేశారు.'ఈ అంశంపై బహిరంగ చర్చకు ఎల్‌జీ సిద్ధమేనా? ఎల్‌జీ సర్‌ని ఆహ్వానిస్తున్నా. స్థలం, సమయం, తేదీ మీరే చెప్పండి. నేను మీడియా ముందు సవాల్ చేస్తున్నా. మీరు వచ్చి డిబేట్ చేయండి. అంతేగానీ ఎల్జీ హౌస్ గోడల వెనక దాక్కోవద్దు. ఢిల్లీ ప్రజలతో పాటు ఎన్నికైన ప్రభుత్వం, మంత్రి ప్రశ్నలు అడుగుతున్నారు" అని మంత్రి సౌరభ్ అన్నారు. మరోవైపు, ఆప్ రాజ్యసభ ఎంపీ సంజయ్ సింగ్ సైతం ఈ అంశంపై ఉన్నత స్థాయి దర్యాప్తునకు డిమాండ్ చేశారు. లెఫ్టినెంట్ గవర్నర్‌తో సహా బాధ్యులందరిపై చర్య తీసుకునేలా అన్ని వాస్తవాలను సుప్రీంకోర్టు ముందు ఉంచాలన్నారు. సక్సేనా బిలియనీర్ల వైపు ఉన్నారని.. పర్యావరణం, ఢిల్లీ ప్రజల గురించి ఆయనకు ఎలాంటి ఆందోళన లేదన్నారు. ఈ వ్యవహారంలో ఎల్‌జీతో పాటు బాధ్యులందరిపైనా చర్యలు తీసుకోవాలన్నారు. కాగా, దీనిపై ఎల్‌జీ కార్యాలయం నుంచి ఇప్పటివరకు ఎలాంటి స్పందన రాలేదు.

# పాక్‌లో రెచ్చిపోయిన ఉగ్రవాదులు..



పాకిస్థాన్‌లో ఉగ్రవాదులు మరోసారి రెచ్చిపోయారు. బెలూచిస్తాన్ ప్రావిన్స్ పరిధిలోని పలు పోలీసు స్టేషన్లు, రైల్వే ట్రాక్‌లు, హైవేలు లక్ష్యంగా సోమవారం ఉగ్రమూకలు దాడులకు తెగబడ్డారు. రైళ్లు, బస్సులు, ట్రక్కులను ఎక్కడికక్కడ ధ్వంసం చేశారు. ఈ ఘటనల్లో మొత్తం 73 మంది ప్రాణాలు కోల్పోయారు. చనిపోయిన వారిలో 14 మంది పాకిస్తాన్ భద్రతా దళ సిబ్బంది కూడా ఉన్నారని ఆర్మీ వర్గాలు ప్రకటించాయి. వీరంతా ఉగ్రవాదులను ప్రతిఘటించే క్రమంలో ప్రాణాలు విడిచారని తెలిపాయి. తమ బలగాలు నిర్వహించిన ప్రత్యేక ఆపరేషన్‌లో 21 మంది ఉగ్రవాదులు మట్టికరిచారని పాక్ ఆర్మీ వెల్లడించింది. "ఉగ్రవాదులు అత్యంత దారుణంగా ప్రవర్తించారు. రోడ్ల మీదుగా వెళ్తున్న వాహనాలను ఆపి, వాటిలోని ప్రయాణికుల ఐడీ కార్డులను చెక్ చేశారు.

ఆ వెంటనే వాళ్లను తుపాకీతో కాల్చి చంపారు. ఇలా వాహనాల్లోని ప్రయాణికులందరినీ చంపాక, వాటికి నిప్పుపెట్టారు" అని అధికార వర్గాలు మీడియాకు వివరించాయి. ఈవిధంగా మూసా ఖైల్ అనే ఏరియాలోని ఒక్క హైవేపైనే దాదాపు 35 వాహనాలకు ఉగ్రవాదులు నిప్పుపెట్టినట్లు తెలిసింది. పాకిస్తాన్‌లోని పంజాబ్ ప్రావిన్స్‌కు చెందిన కార్మికులను లక్ష్యంగా చేసుకొని ఉగ్రవాదులు ఈ దాడులు చేశారని సమాచారం. అక్కడి కార్మికుల వల్ల స్థానికులు ఉపాధి అవకాశాలను కోల్పోతున్నారనే ఉద్దేశంతోనే ఈ ఉగ్రదాడులు జరిగాయని పాక్ మీడియా కథనాలను బట్టి తెలుస్తోంది. ఈ దాడులలో చనిపోయిన కార్మికులంతా పంజాబ్ ప్రావిన్స్‌కు చెందిన వారేనని అంటున్నారు. దాడులకు బాధ్యత వహిస్తూ వేర్పాటువాద సంస్థ బలూచ్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్‌ఏ) ప్రకటన చేసింది. పాకిస్థాన్ అధ్యక్షుడు అసిఫ్ అలీ జర్దారీ ఈ దాడులను ఖండించారు. ఇదొక అనాగరిక చర్య అని అభివర్ణించారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

# ఉక్రెయిన్ ఇంధన సదుపాయాలపై రష్యా క్షిపణి దాడులు



మాస్కో : రష్యా సరిహద్దుల్లో ఉక్రెయిన్ దాడులను తీవ్రతరం చేయడాన్ని తీవ్రంగా పరిగణించిన మాస్కో ఎదురు దాడికి దిగింది. సోమవారం ఉక్రెయిన్ గ్రిడ్‌పై క్షిపణులు, డ్రోన్లతో దాడులను ఉధృతం చేసింది. ఉక్రెయిన్ రాజధాని కీవ్‌తో సహా డ్నిప్రో, క్రోపివ్నిట్స్కీ, విన్నిట్సియా, క్రివీ, ఖార్కివ్ వంటి నగరాలపై దాడులను రష్యా కొనసాగించింది. ఉక్రెయిన్‌కు చెందిన కీలకమైన ఇంధన మౌలిక సదుపాయాలపై దాడిని రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ ధ్రువీకరించింది. కచ్చితమైన, దీర్ఘ శ్రేణి ఆయుధాలతో ఈ దాడిని ప్రారంభించినట్లు తెలిపింది. నిర్ధేశించిన అన్ని లక్ష్యాలను చేధించినట్లు తెలిపింది. గత 24 గంటల్లో రెండు ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్ స్టేషన్లు, నాలుగు ఫీల్డ్ మందుగుండు డిపోలు ధ్వంసమైనట్లు తెలిపింది. అలాగే, గత కొన్ని రోజులుగా జరిపిన దాడుల్లో ఉక్రెయిన్‌కు చెందిన 90 మంది సైనికులు మృతి చెందినట్లు తెలిపింది. ఉక్రెయిన్‌కు చెందిన పలు సైనిక బృందాలపై ఈ దాడులు నిర్వహించినట్లు రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది. దాదాపు 100 క్షిపణులు, 100 డ్రోన్లతో రష్యా దాడి చేసినట్లు జెలెన్స్కీ తెలిపారు. తాజా ఘర్షణల్లో రష్యా చేసిన అతిపెద్ద దాడుల్లో ఒకటిగా తెలిపారు. అలాగే ఈ దాడి వలన ఉక్రెయిన్ ఇంధన రంగానికి తీవ్ర నష్టం వాటిల్లిందని చెప్పారు. అయితే ప్రస్తుతం సౌకర్యాలను పునరుద్ధరిస్తున్నట్లు చెప్పారు.

# గాజాపై ఇజ్రాయిల్ దాడులు ఉధృతం

జెరూసలెం : అమెరికా అండతో గాజాపై ఇజ్రాయిల్ దాడులను మరింత తీవ్రతరం చేసింది. లెబనాన్‌పై దాడికి హిజ్బుల్లాల నుంచి తీవ్ర ప్రతిఘటన ఎదురుకావడంతో కొంచెం వెనక్కి తగ్గిన ఇజ్రాయిల్ సైన్యం గాజాపై మాత్రం తన ప్రతాపాన్ని చూపిస్తున్నాయి. గాజా సిటీ నుంచి ఖాళీ చేయాలని ఇజ్రాయిల్ మరో హుకుం జారీ చేయడంతో గాయాలతో నడవలేని స్థితిలో ఉన్న పాలస్తీనీయులు సెంట్రల్ గాజాలోని అల్ అక్సా ఆస్పత్రిలో తలదాచుకునేందుకు వెళ్తుండగా వారిపై ఇజ్రాయిల్ డ్రోన్లతో దాడులు చేసి ఏడుగురిని బలి తీసుకుంది. లెబనాన్ దక్షిణ సరిహద్దుపై భారీగా యుద్ధవిమానాలతో దాడి చేయగా దీనికి హిజ్బుల్లాలు గట్టిగా సమాధానమిచ్చారు. దీంతో లెబనాన్‌పై దాడుల నుంచి కొంచెం వెనక్కి తగ్గింది. కాల్పుల విరమణ, బందీల పరస్పర మార్పిడి కోసం ఈజిప్టు రాజధాని కైరోలో జరుగుతున్న చర్చలు ఒకడుగు ముందుకు రెండడుగులు వెనక్కి అన్న చందంగా సాగుతున్నాయి. ఇజ్రాయిల్ విధించిన కొత్త షరతులను హమాస్ తిరస్కరించింది. ఐరాస భద్రతా మండలి, అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ చేసిన ప్రతిపాదనలకు ఇజ్రాయిల్ కట్టుబడి ఉండాలని హమాస్ డిమాండ్ చేసింది. లెబనాన్, ఇజ్రాయిల్ మధ్య దాడులు ప్రతి దాడులతో పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో ఆదివారం రద్దు చేసిన తమ విమానాలను జోర్డానియన్ ఎయిర్‌లైన్స్ సోమవారం పునరుద్ధరించింది. గత 10 మాసాలుగా గాజాపై ఇజ్రాయిల్ అత్యంత పాశవికంగా సాగిస్తున్న దాడులను తాత్కాలికంగా నిలుపుచేసేందుకు జరుగుతున్న చర్చలు ఎలాంటి తుది ఒప్పందం కుదరకుండానే ముగిశాయి. గాజాలో కాల్పుల విరమణ ఒప్పందం కుదిరితే తమ దాడులు ఆపేస్తామని హిజ్బుల్లా నాయకుడు హసన్ నస్రల్లా అంతకుముందు తెలిపారు.

# దక్షిణ మధ్య రైల్వేలో నూతన 'యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్

మొదటి పేజీ తరువాయి భాగం

మీడియా సిబ్బందికి తెలియజేయడానికి ఏర్పాటుచేయబడిన విలేకరుల సమావేశంలో శ్రీ పి. కిషోర్ బాబుగారితో పాటు దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ ఫైనాన్షియల్ అడ్వైజర్ శ్రీ ఎస్. వివేకానంద మరియు రైల్వే ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు. సమావేశాన్ని ఉద్దేశించి శ్రీ పి. కిషోర్ బాబు మాట్లాడుతూ, నూతన పెన్షన్ స్కీమ్ సభ్యులులైన కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులందరూ ఈ ఏకీకృత పెన్షన్ పథకాన్ని ఎంచుకోవచ్చని తెలియజేశారు. ఇటీవల ప్రకటించిన ఏకీకృత పెన్షన్ పథకం ద్వారా దాదాపు 23 లక్షల మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు లబ్ధి పొందుతారని ఆయన పేర్కొన్నారు. ఇందులో భాగంగా, దక్షిణ మధ్య రైల్వేలో ప్రస్తుతం పనిచేస్తున్న దాదాపు 63,000 మంది ఉద్యోగులు ప్రయోజనం పొందుతారని మరియు జోన్‌పరిధిలోని మొత్తం పింఛన్ దారులలో 75శాతం వరకు ఉన్నారని తెలియజేశారు. ఈ పథకం 5 ప్రధాన ప్రయోజనాలతో 01 ఏప్రిల్, 2025 నుండి అమల్లోకి వస్తుందని చెప్పారు. ఈ 5 ప్రధాన ప్రయోజనాలలో , హామీ ఇవ్వబడిన పెన్షన్, హామీ ఇవ్వబడిన కుటుంబ పెన్షన్, హామీ ఇవ్వబడిన కనీస పెన్షన్‌బీ గ్రాట్యుటీతో పాటుగా పదవీ విరమణలో ద్రవ్యోల్బణ సూచిక ఆధారంగా మరియు ఏకమొత్తం చెల్లింపులు ఉంటాయి. నూతన పెన్షన్ పథకంతో పోలిస్తే ఏకీకృత పెన్షన్ పథకం మరింత ప్రయోజనకరంగా ఉందని, ఇది హామీతో కూడిన పెన్షన్‌ను అందజేస్తుందని, తద్వారా సిబ్బందికి గౌరవం మరియు ఆర్థిక భద్రతను కల్పిస్తుందని ఆయన పేర్కొన్నారు. నూతనంగా ప్రకటించిన పథకంపై విస్తృతంగా ప్రచారం చేయడం ముఖ్యమని, తద్వారా ఎక్కువ సంఖ్యలో ప్రభుత్వ ఉద్యోగులు ప్రయోజనం పొందవచ్చని ఆయన పేర్కొన్నారు.

'యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్' ముఖ్య ప్రయోజనాలు :

1. హామీ ఇవ్వబడిన పెన్షన్: 25 సంవత్సరాల కనిష్ట అర్హత సేవ కోసం పదవీ విరమణకు ముందు గత 12 నెలలలో తీసుకున్న సగటు ప్రాథమిక వేతనంలో 50 శాతం.

కనీసం 10 సంవత్సరాల సేవ వరకు తక్కువ సేవా కాలానికి అనుపాతంలో ఉంటుంది.

2. హామీ ఇవ్వబడిన కుటుంబ పెన్షన్:
ఏ ఉద్యోగి పెన్షన్‌లో 60 శాతం

3. హామీ ఇవ్వబడిన కనీస పెన్షన్:
కనిష్టంగా 10 సంవత్సరాల సర్వీసు తర్వాత పదవీ విరమణపై నెలకు ఏ రూ . 10,000 పెన్షన్

4. ద్రవ్యోల్బణం సూచిక:
- హామీ ఇవ్వబడిన పెన్షన్‌పై, హామీ ఇవ్వబడిన కుటుంబ పెన్షన్ మరియు హామీ ఇవ్వబడిన కనీస పెన్షన్‌పై.
- సేవ చేస్తున్న ఉద్యోగుల విషయంలో పారిశ్రామిక కార్మికులకు అఖిల భారత వినియోగదారుల (ఏ. ఐ. సి. పి. ఐ. -ఐ.డబ్లు ) ధరల సూచిక ఆధారంగా డియర్‌నెస్ రిలీఫ్ అందించబడుతుంది

5. ఇతర ప్రయోజనాలు
గ్రాట్యుటీతో పాటు పదవీ విరమణ సమయంలో ఒకేసారి మొత్తం చెల్లింపు పూర్తయిన ప్రతి ఆరు నెలల సర్వీస్‌కు విరమణ తేదీ నాటికి నెలవారీ పారితోషికంలో 1/10వ వంతు (పే ం డీఏ) . ఈ చెల్లింపు హామీ ఇవ్వబడిన పెన్షన్ పరిమాణాన్ని తగ్గించదు

యూ.పి.ఎస్. ఇతర ముఖ్యాంశాలు:

యూ.పి.ఎస్ యొక్క నిబంధనలు ఇంతకు ముందు ఎన్.పి.ఎస్ లో పదవీ విరమణ చేసిన వారికి (ఇప్పటికే పదవీ విరమణ పొందిన వారికి)కూడా వర్తిస్తాయి.

గత కాలానికి సంబంధించిన బకాయిలు వడ్డీ ఏపీపీ.ఎఫ్ రేట్లతో చెల్లించబడతాయి

- ఉద్యోగులకు యూపీఎస్ ఎంపికగా అందుబాటులో ఉంటుంది. ప్రస్తుతం సేవలోనున్న మరియు అలాగే భవిష్యత్ ఉద్యోగులకు ఎన్.పి.ఎస్ లేదా యూ.పి.ఎస్ లో చేరే అవకాశం ఉంటుంది. ఎంపిక ఒకసారి చేసినట్లయితే అది ఫైనల్ అవుతుంద్ని ఉద్యోగుల నుండి తీసుకునే వాటా పెరగదు. యూ.పి.ఎస్ అమలు కోసం ప్రభుత్వం అదనపు వాటాను అందిస్తుంద్ని ప్రభుత్వ నుండి అందించే వాటా 14 నుండి 18.5శాతం కి పెంచడం జరిగింది.

# సెప్టెంబర్ 17 నుంచి ప్రజా పాలన

మొదటి పేజీ తరువాయి భాగం

నిర్వహించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నిర్ణయించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు, హెల్త్ కార్డులు జారీ చేసేందుకు ఈసారి ప్రజాపాలన కార్యక్రమం చేపడుతామని చెప్పారు. ఇకపై రేషన్ కార్డులు, హెల్త్ కార్డులకు లింక్ ఉండదని, వేర్వేరుగా కార్డులు జారీ చేస్తామని సీఎం చెప్పారు. ప్రజా పాలనలో ప్రతి కుటుంబం నుంచి అందుకు అవసరమైన వివరాలను సేకరిస్తామన్నారు. రాష్ట్రమంతటా అన్ని గ్రామాలు, వార్డుల్లో ప్రజా పాలన కార్యక్రమానికి నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.



మంగళవారం సచివాలయంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, మంత్రి దామోదర రాజనర్సింహతో కలిసి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, వైద్యారోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి డాక్టర్ క్రిస్టినా చొంగ్తూ, మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిశోర్, సీఎం ముఖ్య కార్యదర్శి శేషాద్రి ఈ సమావేశంలో పాల్గొన్నారు. హెల్త్ డిజిటల్ కార్డుల జారీకి ఎలాంటి పద్ధతి అనుసరించాలి... ప్రతి ఒక్కరి హెల్త్ ప్రొఫైల్ను నమోదు చేసేందుకు ఏయే వైద్య పరీక్షలు చేయాలి.. గ్రామాల్లోనే హెల్త్ చెకప్ శిబిరాలు ఏర్పాటు చేయాలా... రాష్ట్రంలో ఉన్న లాబోరేటరీల సాయం తీసుకోవాలా...? వెంటనే పరిశీలించి నిర్ణయాలు తీసుకోవాలని ముఖ్యమంత్రి వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. హెల్త్ డిజిటల్ కార్డుకు సంబంధించి ఫ్రాన్స్లో ఉత్తమమైన విధానం అనుసరిస్తున్నారని ఇటీవల విదేశీ పర్యటనలో తనను కలిసిన ప్రతినిధులు చెప్పారని, అక్కడ అనుసరించే విధానాన్ని పరిశీలించాలని అధికారులకు సూచించారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ వైద్య సేవలకు, సీఎంఆర్ఎఫ్ ద్వారా సాయం అందించేందుకు ఇకపై రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసే హెల్త్ కార్డు ప్రామాణికంగా ఉంటుందని సీఎం అన్నారు.

ఆరోగ్యంతో చెలగాటమాడితే సస్పెండ్‌బీ

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. డెంగ్యూ, చికున్ గున్యా, వైరల్ జ్వరాలతో వివిధ ఆసుపత్రుల్లో పెరుగుతున్న కేసులపై ఆందోళన వ్యక్తం చేశారు. వ్యాధులు రాకముందే తగిన నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రేటర్ హైదరాబాద్తో పాటు రాష్ట్రంలోని అన్ని పట్టణాలు, గ్రామాల్లో దోమల నిర్మూలనకు ఫాగింగ్, స్ప్రే ముమ్మరం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. జీహెచ్‌ఎంసీ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో ఫాగింగ్ క్రమం తప్పకుండా జరిగేలా చూడాలని, ఎప్పటికప్పుడు అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి తనిఖీలు చేయాలని సీఎం ఆదేశించారు. పని చేయని ఉద్యోగులను, ప్రజల ఆరోగ్య పరిరక్షణకు చేపట్టే చర్యల పట్ల ఉదాసీనంగా వ్యవహరించే వారిని సస్పెండ్ చేయాలని సీఎం హెచ్చరించారు. జీహెచ్‌ఎంసీ పరిధిలోని అధికారులు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, జిల్లా కలెక్టర్ సమన్వయంతో పని చేయాలని సీఎం ఆదేశించారు. అవసరమైతే పోలీసు విభాగం, స్వచ్ఛంద సంస్థలు, మీడియా సహకారంతో సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి సూచించారు. అన్ని జిల్లాల్లోనూ కలెక్టర్లు, పంచాయతీరాజ్ అధికారులు సీజనల్ వ్యాధులపై వెంటనే ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు. అన్ని జిల్లాల్లో కలెక్టర్లు క్షేత్రస్థాయి పర్యటనలు చేయాలని, పలు గ్రామాలు, పట్టణాలకు వెళ్లి పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని సూచించారు. డెంగ్యూ, చికున్ గున్యా కేసులు నమోదైన ప్రాంతాలకు వెళ్లి కారణాలను గుర్తించాలని, అవసరమైన పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు.

# గణేష్ ఉత్సవాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి

మొదటి పేజీ తరువాయి భాగం

వినాయకుడు నిమజ్జనం చేసేటప్పుడు పూర్తిగా మునిగేలా జీహెచ్‌ఎంసీ అధికారులు అక్కడ ఏర్పాట్లు చేయాలని లేదంటే అక్కడికి భక్తులు అధికంగా వచ్చి ఇతర విగ్రహాలు నిమజ్జనం ఆలస్యం జరిగే అవకాశం ఉందని తెలిపారు. జీహెచ్‌ఎంసీ అధికారులు శానిటేషన్ సిబ్బంది ని ఏర్పాటు చేసి వెంట వెంటనే తొలగించాలని సూచించారు. పండగ లోపు రోడ్ల మరమత్తులు చేయాలని జీహెచ్‌ఎంసీ అధికారులను ఆదేశించారు. రవాణా శాఖ అధికారులు నిమజ్జనం కోసం వాహనాలు సిద్ధం చేసుకోవాలని టస్కర్ వాహనాలు ,డ్రైవర్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మండపాల నుండి నిమజ్జనం వరకు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసి ప్రతి వినాయకుడితో ఒక పోలీస్ ఉంటే త్వరగా నిమజ్జనం కావడానికి అవకాశం ఉంటుందని సూచించారు . హైదరాబాద్ సిటీలోనే కాకుండా శివారు ప్రాంత ట్యాంక్ లలో కూడా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సూచించారు.గణేష్ ఉత్సవాలు జరిగే 11 రోజుల పాటు నగరంలో ట్రాఫిక్ విషయంలో తీసుకోవాల్సిన చర్యల పై సూచించారు దూల్ పెట్ లో విగ్రహాల తీసుకుపోవడానికి అధిక ట్రాఫిక్ ఉంటుందని అక్కడ రోడ్లు ఇబ్బందులు లేకుండా చూసుకోవడంతో పాటు రద్దీగా ఉండే ప్రధాన కూడళ్లు,జంక్షన్ లో వద్ద మండపాలు ఏర్పాటు చేయవద్దని ఉత్సవ కమిటీ లకు సూచించారు. పెద్ద వినాయకులు వెళ్ళే ప్రాంతాల్లో ట్రీ ట్రిమ్మింగ్ చేయాలని ,చిన్న విగ్రహాలను టస్కర్ లాంటి పెద్ద వాహనాలు కాకుండా చిన్న వాహనాలు వాడితే పెద్దగా ఇబ్బందులు ఉండవన్నారు. ఫిట్నెస్ ఉన్న వాహనాలు అందుబాటులో ఉంచుకోవాలని ,మంచి డ్రైవర్ ,డీజిల్ కూడా అదనంగా అందుబాటులో ఉంచుకోవాలన్నారు.ట్యాంక్ బండ్ ,ఎన్టీఆర్ మార్గ్ లో విగ్రహాల నిమజ్జనానికి 22 ప్లాట్ ఫారం లు ఏర్పాటు చేస్తున్నామని హెచ్‌ఎండిఏ కమిషనర్ వెల్లడించారు. ట్యాంక్ బండ్ పైన 33 క్రేన్స్ పెడుతున్నామని అదనంగా అవసరం ఉంటే మరిన్ని క్రేన్స్ వచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. జీహెచ్‌ఎంసీ పరిధిలో 100 స్టాటిస్టిక్ క్రేన్స్,150 మొబైల్ క్రేన్ ఏర్పాటు చేయనున్నారు. ఈసారి గత సంవత్సరం కంటే ఎక్కువ విగ్రహాలు వచ్చే అవకాశం ఉందని అంచనా వేశామని అందుకు తగిన విధంగానే ఏర్పాట్లు చేస్తున్నారు. 10,500 మంది నిమజ్జనం ప్రాంతంలో శానిటేషన్ సిబ్బందిని ఏర్పాటు చేయనున్నారు . నిమజ్జనం తరువాత వెస్టేజ్ కవరేజ్ డంప్ కోసం 100 టిప్పర్స్ ,20 జేసిబి లు ఏర్పాటు చేశారు. ఈసారి జీహెచ్‌ఎంసీ ,హెచ్‌ఎండిఏ నుండి 5 లక్షల మట్టి విగ్రహాలు పంపిణీ చేయనున్నారు. అర్‌అండ్ బి అధికారులు బారికేడ్ల విషయంలో జాగ్రత్త చర్యలు తీసుకోవాలనీ సూచించారు.ఖైరతాబాద్ దగ్గర డిమాండ్ మేరకు ఉత్సవాల సమయంలో అర్ధరాత్రి వరకు మెట్రో నడిపిస్తమని నిమజ్జనం సమయంలో అర్ధరాత్రి వరకు 1-2 వరకు నడుస్తాయని మెట్రో అధికారులు తెలిపారు. ప్రత్యేకంగా అదనంగా మెట్రో నడిచేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఎంఎంటీఎస్ రైళ్లు అదనంగా నడవడం, 650 వరకు అందనంగా ఆర్టీసి బస్సులు నడుపుతున్నట్లు అధికారులు మంత్రి గారి దృష్టికి తీసుకెళ్లారు. 2000 మంది కళాకారులతో ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు కల్చరల్ డిపార్ట్మెంట్ ప్రత్యేకంగా సిద్ధమవుతుంది. గణేష్ మండపాల వద్ద విద్యుత్ కనెక్షన్లు విద్యుత్ ఉద్యోగులతోనే తీసుకోవాలని లేదంటే షార్ట్ సర్క్యూట్ జరిగే అవకాశం ఉందని తెలిపారు. ఉత్సవాల కోసం 57 ట్రాన్స్ ఫార్మర్లు ,22 మొబైల్ ట్రాన్స్ ఫార్మర్లు ,3457 మంది విద్యుత్ సిబ్బంది పని చేయనున్నారు. ప్రధాన రోడ్లు ,గల్లీలో విద్యుత్ కేబుల్ లు వ్రేలాడకుండా చూడాలని ఆదేశించారు. 108 అంబులెన్స్ లు ప్రత్యేక వైద్య సిబ్బంది ,నిమజ్జనం జరిగే ప్రాంతంలో ప్రాథమిక చికిత్స కేంద్రాల ఏర్పాటు చేయనున్నారు. ఖైరతాబాద్ బడా గణేష్ వద్ద ప్రత్యేక హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేయనున్నారు. నగరంలో ఉన్న 4 ప్రధాన వినాయక దేవాలయాలలో నవరాత్రి ఉత్సవాల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయనున్నారు.

భాగ్య నగర్ గణేష్ ఉత్సవ సమితి తో పాటు పలు కమిటీ లు ప్రభుత్వం దృష్టికి పలు అంశాలు తీసుకొచ్చారు. భక్తులకు మొబైల్ టాయిలెట్స్ , మంచి నీటి సౌకర్యం ,భక్తులకు ఆహార ఏర్పాట్లు చేయాలని సూచించారు. పోలీసులు అనుమతులు విషయంలో ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. జీహెచ్‌ఎంసీ మేయర్ గద్వాల విజయ లక్ష్మి మాట్లాడుతూ నగరంలో రోడ్ల మరమత్తులు త్వరగా పూర్తయ్యేలా చూస్తామన్నారు. సెప్టెంబర్ 1 నుండి స్వయంగా అన్ని ప్రాంతాల్లో పర్యవేక్షిస్తున్నారు. బేబీ పాండ్స్ లో ఫ్రెష్ వాటర్ ఉండేలా చేయడంతో నిమజ్జనం జరుగుతున్న చెరువుల్లో గుర్రపు డెక్క తొలగించేలా చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో మేయర్ గద్వాల విజయ లక్ష్మి,డిప్యూటీ మేయర్ ,రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్,మోతే శ్రీలత శోభన్ రెడ్డి , డీజీపీ జితేందర్ , రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్ , హైదరాబాద్ ,మేడ్చల్ జిల్లాల కలెక్టర్లు ,హైదరాబాద్ , రాచకొండ కమిషనర్లు హైదరాబాద్ నగర ఎమ్మెల్యేలు ,ఎమ్మెల్సీలు

# బంగారు పతకాలు సాధించేందుకే స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు

రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహించేలా చేయాలని.. బంగారు పతకాలు సాధించాలని ఇందుకుగాను స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్టు ప్రకటించారు. ఇది రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధి, సంకల్పబలం అన్నారు. హైదరాబాదులో వరల్డ్ క్లాసు క్రీడా మైదానాలు ఉన్నాయి ఏ క్రీడనైనా నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నాము.. ప్రాతినిధ్యం కల్పించేందుకు అవకాశం ఇవ్వాలని ఇటీవల ఢిల్లీలో కేంద్ర క్రీడాల మంత్రిని కలిసి కోరామని తెలిపారు. యువజన కాంగ్రెస్ నుంచి ఎదిగి వచ్చిన నాయకుడు శివసేనారెడ్డిని ఇటీవల నేను పిలిచి అభినందించాను.. క్రీడల పై ప్రత్యేక దృష్టి సారించాలని, రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చాం. అందులో భాగంగా ఏ జిల్లాలో ఏ క్రీడలు నిర్వహించాలనేది శివసేనారెడ్డి నివేదిక రూపొందించారు. క్రీడలు నిర్వహించేందుకు తగినన్ని నిధులు కేటాయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది, గత పాలకులు నిర్మించిన క్రీడా మైదానాలు మరమ్మతు చేసి అభివృద్ధి చేసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. రెసిడెన్షియల్ పాఠశాలలో గతంలో క్రీడల కోసం ఒక పిరియడ్ ఉండేది... రాష్ట్రంలో ఇకనుంచి ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల అనే తేడా లేకుండా ఒక పీరియడ్ క్రీడల కోసం కేటాయించేలా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి, సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, %జఎఎం% సోనీ బాలాదేవి, తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ ప్రెసిడెంట్ ఏలూరు శ్రీనివాసరావు, నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# గవర్నర్ కు ఘన స్వాగతం

## ములుగు జిల్లాలో కొనసాగుతున్న పర్యటన



తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మూడు రోజుల పర్యటన లో భాగంగా మంగళవారం ఉదయం ములుగు జిల్లా కు చేరుకున్నారు. గవర్నర్ తోలుత యాదాద్రి జిల్లా పర్యటన అనంతరం రోడ్ మార్గంలో ములుగు జిల్లా కు అండ్ బి గెస్ట్ హౌస్ కు చేరుకున్నరు. గవర్నర్ కు రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్ రమణ, జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర ఎస్పీ డాక్టర్ పి.శబరిష్, డిఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) శ్రీజ, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మహేందర్ జీ, తదితరులు పూల మొక్కలు అందజేసి సాదర స్వాగతం పలికారు.సంప్రదాయ నృత్య రితులతో గవర్నర్ కు స్వాగతం పలికారు.

# ఆగస్టు 31 నుండి ప్రారంభమయ్యే తెలంగాణ రైతు సంఘ

## రాష్ట్రస్థాయి రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయండి.

### రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి సాగర్ పిలుపు



రాష్ట్ర స్థాయి రాజకీయ శిక్షణా తరగతులు ఆగస్టు 31, సెప్టెంబర్ 1, 2 తేదీల్లో రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం, రాందాసు పల్లి స్టేజ్ దగ్గర గల శుభమ్ గార్డెన్‌లో జరుగుతున్నాయి. ఈ క్లాసులను జయప్రదం చేయాలని రైతు సంఘం రాష్ట్ర కార్యాలయంలో జరిగిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. సాగర్ పిలుపునిచ్చారు. అఖిల భారత ప్రధాన కార్యదర్శి డాక్టర్ విజ్జు కృష్ణ, వ్యవసాయరంగ నిపుణులు, శాస్త్రవేత్తలు పాల్గొంటారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం వ్యవసాయరంగంలో తీసుకొస్తున్న మార్పులు, వాతావరణంలో వస్తున్న మార్పులు రైతులు, రైతు సంఘం కార్యకర్తలు తీసుకోవాల్సిన చర్యలను ఈ తరగతులలో చర్చించడం జరుగుతుంది. అఖిల భారత కిసాన్ సభ (ఏఐకెఎస్)కు తెలంగాణ రైతు సంఘం అనుబంధంగా పని చేస్తున్నది. జాతీయోద్యమ కాలంలో బ్రిటిష్ సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో 1936లో అఖిల భారత కిసాన్ సభ ఏర్పడింది. దేశవ్యాప్తంగా రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం సమరశీలంగా పోరాడింది. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మూడు వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా జరిగిన సుదీర్ఘ పోరాటంలో కీలకమైన పాత్ర పోషించింది. లాఠీ చార్జీలు, టియర్ గ్యాస్‌లు, నీటి ఫిరంగులను లెక్క చేయకుండా సమరశీలంగా పోరాడింది. 750 మందికి పైగా ప్రాణాలు బలిదానం చేసి 3 వ్యవసాయ చట్టాలను కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకునే విధంగా జరిగిన పోరాటంలో అఖిల భారత కిసాన్ సభ కీలకమైన భాగస్వామిగా ఉంది. కేంద్ర ప్రభుత్వం రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని, స్వామినాథన్ కమీషన్ సిఫారసు చేసిన సమగ్ర ఉత్పత్తి ఖర్చు సి2 ఆధారంగా కనీస మద్దతు ధరల చట్టం చేయాలని, వడ్డీతో సహా రైతుల రుణాలన్ని మాఫీ చేయాలని, రుణ విమోచన చట్టం చేయాలని, విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించాలని, పంటల బీమా పథకాన్ని రైతాంగానికి ఉపయోగపడే విధంగా మార్చాలని పోరాడుతున్నది. రాష్ట్ర స్థాయిలో అర్హులైన అందరికీ 2006 అటవీ హక్కుల చట్టం ప్రకారం హక్కు పత్రాలు ఇవ్వాలని, కౌలు రైతులందరికీ 2011 చట్టం ప్రకారం రుణ అర్హత కార్డులు ఇచ్చి రైతు భరోసా ఇవ్వాలని, సాగునీటి ప్రాజెక్టులు ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేయాలని, పంటలు నష్టపోయిన సందర్భంలో నష్ట పరిహారం ఇవ్వాలని, అర్హులైన పేదలందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, ప్రాజెక్టులు, పరిశ్రమలు, రోడ్లు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు భూ సేకరణ జరుగుతున్న సమయంలో 2013 భూ సేకరణ చట్టం ప్రకారం పరిహారం ఇవ్వాలని, రైతు భరోసా ఇవ్వాలని, పంటలకు బోనస్ ఇవ్వాలని, రైతు బీమా వయస్సు పెంచాలని పోరాటాలు కొనసాగిస్తున్నది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలను రైతాంగానికి అవగాహన కల్పించేందుకు రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిలో అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నది. వ్యవసాయ శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులను ఆహ్వానించి ప్రతి సంవత్సరం వానాకాలం ప్రారంభం సందర్భంగా సెమినార్లను నిర్వహిస్తున్నది. కౌలు, పోడు, పత్తి, మిర్చి, చెరుకు, ఫౌల్ట్రీ, పండ్ల తోటలు, కూరగాయలు, పాలు, మహిళలు తదితర రంగాల వారీగా రైతులను సమీకరిస్తున్నది.

ఇటువంటి సంస్థ తన కార్యకర్తలను, నాయకులను తాజా విజ్ఞానంతో మరింత పటిష్టంగా రైతుల సమస్యలపై ఐక్యపరిచేందుకు, పోరాడేందుకు వీలుగా శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నది. ఈ తరగతులలో 300 మంది పాల్గొంటారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సారంపల్లి మల్లారెడ్డి, వ్యవసాయ శాస్త్రవేత్త అరిబండి ప్రసాద్‌రావు, రాష్ట్ర నాయకులు ఆర్. రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# దేశంలోనే ప్రముఖ ఆలయంగా ఆధ్యాత్మికతను సంతరించుకుంది

## - తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ



ప్రముఖ ఆధ్యాత్మికతను సంతరించుకునేలా ఉందని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అన్నారు. మంగళవారం ఆయన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్న అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. యాదాద్రి స్వామి వారి దర్శనం సందర్భంగా ఆధ్యాత్మిక అనుభూతి సంతరించుకున్నదన్నారు. ఆలయ నిర్వహణ తీరు ప్రశంసనీయమని, త్వరలోనే మరోసారి శ్రీ స్వామివారిని దర్శించుకునేందుకు రానున్నట్లు ఆయన చెప్పారు. శ్రీ స్వామివారిని దర్శించుకోవడం తనకెంతో సంతోషాన్ని కలిగించిందని, తెలంగాణ రాష్ట్ర ప్రజలు తెలంగాణ రాష్ట్రం సుఖసంతోషాలతో ఉండాలని శ్రీ స్వామివారిని పూజించినట్లు గవర్నర్ చెప్పారు.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794